స్థాపితము 1925 రిజిస్టర్ నెం. ఎ. 92

గోలకొండ పత్రిక

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి, ఎం.ఏ

సంపుటి 15 • సంచిక 276 • గురువారం హైద్రాబాద్ 25-10-62 • 4 పేజీలు 7 నయాపైసలు

విజయవాడలో కర్ఫ్యూ పరిస్థితి అదుపు

విజయవాడ, అక్టోబర్ 24. విజయవాడలో కర్ఫ్యూ పరిస్థితి అదుపులోనికి వచ్చింది. నేడు కేవలం రెండు కేసులు ఆసుపత్రిలో చేర్చబడ్డాయి. ఇక్కడ కర్ఫ్యూ ప్రారంభమైన పిమ్మట 28 గంటలు దాటుతున్నా ఎక్కడా కర్ఫ్యూ ఉల్లంఘన జరగలేదు; కాని కొన్నిచోట్ల మంటికి కలరా వ్యాధిగ్రస్తులు తెవరూ మరణించలేదు. నగరంలో కలరా మొత్తం 281 మందికి సోకగా అందులో 44 మంది మృతి చెందారు. ఇక్కడ సర్వైకయిదు వేల మందికి కలరా నిరోధానికై టీకాలివ్వబడ్డాయి. నగరంలో 15వ తేదీనుండి కాఫీహోటళ్ళు, ఇతర వ్యాపార కేంద్రాలన్నీ మూసివేయబడినందున కాత్కాలిక ప్రజా సమూహాలు కాక తగ్గి వీధులు శుభ్రంగా ఉన్నాయి.

క్యూబా పరిస్థితిపట్ల శ్రీ నెహ్రూ ఆందోళన

న్యూఢిల్లీ, అక్టో 24

ప్రధాని శ్రీ నెహ్రూ క్యూబా సమస్యను నేడు ప్రస్తావించి తిరిగి ప్రపంచం వినాశక శిఖరం చివరకు వచ్చినట్లుందన్నారు.

ఐక్య రాజ్య సమితి దినోత్సవ సందర్భంగా జరిగిన ఒక సభలో పాల్గొన్న శ్రీ నెహ్రూ నేడెదురవుతున్న సంక్షుభితలు సమితి ఉద్దేశ్యానికి విరుద్ధమైనవేకాక సమితి ఆస్తిత్వానికే సవాలుగా ఉన్నాయన్నారు.

మన సైనికులకు అండగా నిలుస్తూ యావద్భారతజాతి శపథం

లడాఖ్ యుద్ధ రంగంలో పనిచేస్తున్న భారత సైనికుల సహాయార్థం ప్రధాని నెహ్రూకు యీనెల 22 న శ్రీ దివాన్ సింగ్, ఆతని భార్య శ్రీమతి సుఖదేవి కలిసి రు. 500 విరాళం అందజేశారు. వీరు ఢిల్లీనుండి పానగల్ లాడోనరాయికి వెళ్ళినవారు. దేశం నలుమూలలా సరిహద్దులను రక్షిస్తున్న మన సేనల పట్ల తమ బాధ్యతలను నిర్వహించడానికి ప్రతివారూ వెన్నద్ధులమవుతున్నట్లు వస్తున్న అనేక వార్తలకు ఈ చిత్రం ఒక నిదర్శనం.

సరిహద్దుపై పోరాడుచున్న సైనికుల పేర నిధులు

సేకరించాలని క్రీడాసంస్థలకు అమృత్ కౌర్ విజ్ఞప్తి

న్యూఢిల్లీ, అక్టో 24

సరిహద్దుపై పోరాడుచున్న భారతీయ సైనికులకు దేశంలోని క్రీడా సమాఖ్యలు, సంఘాలు తమకు శక్తులమ మల్లించి చేయగలిగిన సహాయమ.ా చేయాలని రాజకుమారి అమృత్ కౌర్ నేడు అభ్యర్థించింది.

క్రీడా పోటీలేని ధులే సైనికుల పేర సేకరించగలిగితే అట్టి ద్రవ్యాన్నంతా సాహసోపేతంగా పోరాడుచున్న సైనికుల పేర సేకరించాలని, అన్ని క్రీడా సమాఖ్యలిందుకు పూనుకుంటాయను అశయుందని తెలిపింది.

రాజకుమారి అమృత్ కౌర్ తమ పత్రికాప్రకటనలో ప్రత్యేకంగా ఢిల్లీ మహిళలకొక విజ్ఞప్తిచేసింది. మన సైనికుల ఉన్నిమోట్లను, జర్సీలను, సుప్పర్లనుతయారు చేయాలని మహిళలు వారు మెరిసింది.

గోవాలో పంచాయతి ఎన్నికలు

ప్రశాంతంగా పోలింగ్

పాణజీ అక్టోబర్ 24

గోవాలో గ్రామ పంచాయతులకు ప్రతినిధుల నెన్నుకోడానికి నేడు యెన్నికలు నిర్వహించబడ్డాయి. ఉదయము 8 గంటలకు ప్రారంభమై పోలింగ్ పాయంత్రం 5 గంటలవరకూ సాగింది.

గోవా, దయ్యూ, డామన్‌లలో యీ పంచాయతి యెన్నికలవల్ల నేడు సెలవు ప్రకటించబడింది.

దేశరక్షణ ఒక్కటే నేటి ఆలోచన

చైనా దురాక్రమణ నిరోధానికై హైద్రాబాద్ నగరంలో రెక్కొన్న చైతన్యం

హైద్రాబాదు, అక్టో 24

భారత సరిహద్దులో చైనా దురాక్రమణ జరిపిన కారణంగా భారత దేశ భౌగోళిక సమైక్యతకు యేర్పడ్డ విపత్తి దృష్ట్యా దీపావళి పండుగలను తక్కు దురాక్రమణలో జరిపే దీపాలంకరణను మానుకొని తద్వారా ఆదా చేసిన మొత్తాన్ని దేశ రక్షణ నిమిత్తం వెచ్చించాలని నగర బట్టల వర్తక సంఘం నిశ్చయించింది.

ఈ సంఘం అధ్యక్షులు శ్రీ ఎర్రాం సత్యనారాయణ నిన్న యీ విషయాన్ని తెలియచేస్తూ ప్రతి వ్యక్తి తన ఖర్చు తగ్గించుకోవలసిన పరిస్థితి నేడు దేశంలో యేర్పడిందన్నారు. ఇతర వర్తకులు కూడ యిదే మార్గాన్ని అవలంబించవలసిందని ఇయన విజ్ఞప్తి చేశారు.

పండిత నరేంద్రజీ, (అర్యసమాజ్ బాయకులు) శ్రీ కారాచంద్ అగర్వాల్ (రాష్ట్ర వాణిజ్య పరిశ్రమల మండలుల సమాఖ్య ప్రధానకార్యదర్శి) హైద్రాబాదు బ్రేడ్ అసోసియేషన కార్యదర్శి శ్రీ లన్సీలాల్ గుప్త ప్రభృతులు దేశ సరిహద్దులలో చైనా దురాక్రమణదారులతో పోరాడుతున్న భారత సైనిక దళాలకు యితోధికంగా ఆర్థిక సహాయం చేయుటకై విరాళాలివ్వవలసిందని విజ్ఞప్తి చేశారు.

హైదాబాద్ బ్రేడ్ అసోసియేషన్ నిధి సేకరణ

హైద్రాబాదు బ్రేడ్ అసోసియేషన్ యీ నందర్భంలో రూ. 10 వేలు నిధి వసూలుచేయ సంకల్పించింది. సంస్థ కార్యదర్శి శ్రీ లన్సీలాల్ గుప్త రూ. 801 లు యీ నిధికి విరాళమిచ్చి నిధి వసూలు ఉద్యమానికి నాయకత్వం వహించారు.

దేశసరిహద్దులలో చైనా సైనికదళాలతో పోరాడుతున్న భారత సైనికుల కు వినియోగించతగినదిగా హైద్రాబాదు ఎన్.సి.సి. కేంద్ర సంఘము రూ. 2 వందలు విరాళాన్ని ప్రధాని శ్రీ నెహ్రూకు పంపింది. నగర ఎన్.సి.సి. సంఘ అధ్యక్ష కార్యదర్శులు విరాళాలకొరకు ఒక సంయుక్త విజ్ఞప్తి చేశారు. ఉస్మానియా వ్యవసాయకళాశాల విద్యార్థులు రూ 2 వందలు విరాళాన్ని ప్రధాని శ్రీ నెహ్రూకు పంపారు.

విద్యార్థుల ముందంజ

యుద్ధంలో గాయపడ్డ సైనికుల కొరకు రక్తాన్ని విరాళం ఇవ్వడానికి 18 మంది విద్యార్థులు ముందుకువచ్చి తమరక్తాన్ని యిచ్చారని ప్రభుత్వ పాలిటెక్నిక్ లోని ఇంజనీరింగ్ విద్యార్థి సంఘ అధ్యక్షులు నిన్న ప్రకటించారు. ఈ విషయం ప్రధానికి, రక్షణమంత్రికి కాంగ్రెసు అధ్యక్షునికి తెలుపబడిందని ఆయన తన ప్రకటనలో పేర్కొన్నారు. సరిహద్దులలో పోరుచున్న చైనా దురాక్రమణను అరికట్టుటకై భారత ప్రభుత్వం తీసుకొంటున్న చర్యలకు దోహదం చేయవలసిందని శ్రీ అహ్మదుల్లాఖాదరి ఎం.ఎల్.సి. పత్రికకు విజ్ఞప్తి చేశారు. ప్రధాని శ్రీ నెహ్రూ యిటీవల రేడియోలో చేసిన ప్రసంగాన్ని శ్రీ ఖాదరి తమ విజ్ఞప్తిలో పేర్కొన్నారు.

రాష్ట్రవిద్యార్థి ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీ కె. వాగేశ్వరరావు, భారతదేశ సరిహద్దుల చైనా జరుపుతున్న దురాక్రమణ చర్యలను గర్హిస్తూ ఒక ప్రకటన చేశారు. దేశభద్రత దృష్ట్యా యేరంగంలో చైనా కృషి చేయుటకు విద్యార్థులు సర్వసన్నద్ధులై వున్నారని ఆయన తమ ప్రకటనలో పేర్కొన్నారు.

గులాం గౌస్ ఖాన్ విజ్ఞప్తి

నేషనల్ పార్ట్స్ యూనియన్‌కు చెందిన యాభాబాద్‌పురా శాఖ యువకులు నేడు పురయం శ్రీ బి. కిషన్ జాదవ్ అధ్యక్షతనసమావేశమై భారత దేశ సరిహద్దులలో చైనా జరుపుతున్న దురాక్రమణ చర్యలపట్ల తీవ్ర నిరసన తెలుపుతూ ఒక తీర్మానం చేశారు. యాఖూత్‌పురా హాట్స్ యూనియన్ కార్యదర్శి శ్రీ గులాం గౌస్ ఖాన్ సమావేశంలో ప్రసంగిస్తూ చైనాదురాక్రమణ చర్యలను అరికట్టుటకు ప్రభుత్వం తీసుకొంటున్న చర్యలకు దోహదం చేయవలసిందని, అవసరమయితే యుద్ధ రంగంలో పనిచేయుటకు సర్వసన్నద్ధమైవుండవలసిందని యువకులకు విజ్ఞప్తి చేశారు.

సెంట్రల్ రైల్వే సిబ్బంది విరాళాలు

సికింద్రాబాద్‌లోని సెంట్రల్ రైల్వే సిబ్బంది నేడు శ్రీ ఎన్. రాఘవేంద్రరావు అధ్యక్షతన సమావేశమై రక్షణ దళాలను బలపరిచేందుకు రైల్వేసిబ్బంది ఎంత త్యాగానికైనా సిద్ధపడగలరని తీర్మానించారు. ప్రతివారు రు. 8 కు తక్కువ కాకుండా పైనికసహాయకానిధికి విరాళాలివ్వ నిర్ణయిస్తూ వీరు

(వివరము పేజి చూడుడు)

రక్షణశాఖకు లక్షలాది విరాళాలు

సరిహద్దు దళాలకు ప్రధాని "దీపావళి విజయ సందేశం"

న్యూఢిల్లీ, అక్టో 24

పంచశీల సిద్ధాంతం పేరుతో, హిందీచీనీభాయి భాయి నినాదాలతో ఒకనాడు స్నేహహస్తంచూపిన చైనా ఎంతోకల్మషాన్ని కడుపులో పెట్టుకొని తనస్నేహాన్ని నమ్మిన భారతదేశానికి ద్రోహంతలపెట్టి కమ్యూనిస్టు సామ్రాజ్యవాద విస్తరణ ధోరణిని ప్రదర్శిస్తున్నందుకు దేశంయావత్తూ ఏకకంఠంగా సరసన తెలుపుతున్నది. కమ్యూనిస్టు పార్టీవారు కూడా చైనా దురాక్రమణ తత్వాన్ని విమర్శించక తప్పని పరిస్థితి యీ నాడు దేశంలో ఏర్పడింది. దేశరక్షణకు వీలైన విధంగా వినియోగించుకోడానికివీలుగా సరిహద్దు రక్షక సహాయతా నిధికై లక్షలాది విరాళాలు దేశమంతటా వసూలవుతున్నాయి.

పశ్చిమం ఉపయోగించి నమ్మిన స్నేహ రాష్ట్రంతో యుద్ధానికి దిగిన చైనా రాజనీతికి ప్రపంచంలోని ప్రత్యేకభావం ప్రబలింది. లండన్‌లోని భారతీయులు స్వదేశానికి తిరిగివచ్చి దేశ రక్షణకు పూనుకోవలసిందిగా భారతహైకమీషనర్ కార్యాలయానికి దరఖాస్తులు పెడుతున్నారు. కొందరు బ్రిటిష్ వారు కూడా ఇండియా పక్షాన పోరాడడానికి సంసిద్ధతను తెలిపారని లండన్‌నుండి వార్త తెలిసింది.

శ్రీ నెహ్రూ దీపావళి సందేశం

ప్రధాని శ్రీ నెహ్రూ నేడు దీపావళి సందేశమిస్తూ దేశ ఐక్యతా స్వాతంత్ర్యాల రక్షణకు సరిహద్దుల్లో పోరాడుతున్న మన సేనలకు అండగా నిలవాలని, దేశం యావత్తూ శపథం చేస్తున్నదన్నారు. దురాక్రమణదారును హారడోలేవరకూ జాతి విశ్రమించకుండా వారి అండనలిచి సాయపడుతుందని మన సేనలకు నేను హామీయిస్తున్నానని శ్రీ నెహ్రూ తన దీపావళి సందేశంలో పేర్కొన్నారు. మన సైనిక వీరులను అభినందిస్తూ విజయోత్సాహంతో పనిచేయాలని వారిని కోరుతూ సముచితంగా దీపావళి పండగ దేశం జరుపుకోగలదని ఆయన అన్నారు.

సైనిక సహాయకానిధికై అఖిల భారత ఉన్నత మిల్లుల సంస్థవారు లక్ష రూపాయలు వసూలు చేసి ప్రధానికిప్పంపుతున్నారు. శ్రీనగర్‌లో నొక్కరోజున పాఠశాల విద్యార్థులు 5 వేలు యీ నిధికి వసూలు చేశారు.

అఖిలభారత విద్యార్థి కాంగ్రెసు అధ్యక్షుడు భారత సర్వసేవానికి తేళ్ళ వాస్తూ సరిహద్దుల్లో రక్షకులుగా పనిచేయడానికి 10వేల మంది విద్యార్థులు సిద్ధంగా ఉన్నారని తెలిపాడు. నవంబర్ 2 న దురాక్రమణదారుల తరిమివేత దినం జరపడానికి నిర్ణయించారు.

ప్రతివారూ తమ ఆదాయంలో నడోవంతు సైనిక నిధికి యివ్వాలని అమృత్‌సర్ డి.సి.సి. కార్యదర్శి విజ్ఞప్తి చేశాడు

కాశీ మేయర్ సైనిక సహాయకానిధి ఏర్పాటుచేస్తే వ్యయంగా రు.1001 విరాళం ప్రకటించాడు కాశీ కార్పొరేషన్ 12 వేలు విరాళమిచ్చింది. కోటా (రాజస్థాన్)లో విద్యార్థులు, సైనిక వస్త్రపుమిల్లు కార్మికులు సైనిక నిధికి విరాళాలు ప్రోగుచేస్తున్నారు.

గురుదాస్‌పూర్‌లో రంగీలు, భిమా నిర్మాణ రైల్వే మెయిల్ టర్నోగులు అంకితాలకు 1 వేలరూపాయలు సైనికులకు పంపాలని వసూలు చేశారు. అనేక నగరాల్లో పనివారు ఒక రోజు జీతాన్ని విరాళం ఇస్తూ నిర్ణయాలు తీసుకున్నారు.

లోనావాలాలో ఉన్ని మిల్లు సంస్థ రెండవ వార్షిక సమావేశంలో సంస్థ వసూళ్ల విషయం సూతవార్యతుడు శ్రీ బి. ఎం. గ్రూవర్ ప్రకటించాడు. వచ్చే నెలలో మరో లక్షన్నర వసూలు చేసి పంపాలనికూడా నిర్ణయించబడింది.

పెరోజ్‌పూర్‌లోని ఉత్తర రైల్వేకు చెందిన 8 వేల మంది సిబ్బంది రూ. 8 వేలు విరాళాలు వసూలుచేసి పంపారు. జమ్మూకాశ్మీర్ శాసనసభ్యులైన వారుదారా క్రమణను నిరసిస్తూ తీర్మానంచేసింది. లధక్‌లో ప్రజలు ధైర్యంతో పనిచేస్తున్నారని యీ సమావేశంలో ప్రకటించబడింది. కాశ్మీర్ శాసనసభ్యులు రెండురోజుల వేతనాన్ని విరాళంగా యిచ్చారు.

అమృత్‌సర్ జిల్లా కార్మిక సమితి కార్మికుల రూపాయలు సైనిక కట్టుబాటు సంరక్షణకై సేకరించ ప్రకటించింది. గోరఖ్‌పూర్, లూధియానాల్లో మాజీ సైనికులు యుద్ధరంగానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు.

మధ్యప్రదేశ్ ప్రాథమికోపాధ్యాయులు, ఢిల్లీ రైల్వే సిబ్బంది తాము సరిహద్దులలో పనిచేయడానికై సిద్ధంగా ఉన్నామని తెలిపారు.

ఇండియా-చైనా పోరాటానికి నేపాల్ రాజు విచారం

ఖాట్మండు, అక్టో 24

నేపాలుకు దగ్గరి పొరుగుదేశాలైన ఇండియా, చైనాలమధ్య ఘర్షణ సంగ్రామం సాగుతుండడం విచారకరమైన విషయమని నేడు నేపాల్ రాజు మహేంద్ర ఐక్యరాజ్యసమితి దినోత్సవసందేశమిస్తూ పేర్కొన్నాడు.

ఉభయపక్షాల ప్రయోజనాలకూ నష్టం కలుగకుండా సత్వరమే శాంతియుతంగా యీ సమస్య పరిష్కారం కావాలని ఆశిస్తూ ఆయన నేపాల్ సమీక్షయాలందన్నాడు. సమితిలో చైనాకు సభ్యత్వం లేనందుకాయన విచారం వ్యక్తపరిచాడు.

మరో 3 మైళ్లు లోనికి చైనా సేనల రాక

తావంగ్ నగరానికి ద్విముఖంగా ప్రమాదస్థితి: మరికొన్ని చౌకీలనుండి మనవారి ఉపసంహరణ

న్యూఢిల్లీ, అక్టో 24

మన సైనికులు తక్కువ సంఖ్యలో ఉండి వాతావరణ పరిస్థితులు అనుకూలంగా ఉన్నప్పటికీ భారీ ఆయుధాలతో దాడి చేస్తున్న చైనా సైనికుల్ని సాహసోపేతంగా ఎదుర్కొని అనేకుల్ని హతమార్చిన అనంతరం నిన్న మరికొన్ని చౌకీలనుండి ఉపసంహరించుకున్నారు.

ప్రఖ్యాత బౌద్ధ కేంద్రం తావంగ్ నగరానికి పశ్చిమంగా 10 మైళ్ళ దూరంలోఉన్నలుంపూంవరకూ చైనా సేనలు వచ్చాయని చైనావారు తమ మానేళు తూర్పుగాకూడా ముందుకు చొచ్చుకువచ్చి బుమ్లూను వశపరచుకోడంతో తావంగ్‌కు ఉత్తరంనుండి కూడా దాడి ప్రమాదం ఏర్పడిందనీ నేడు వెల్వడిన యుద్ధ పరిస్థితి ప్రకటనలో ఉంది. తావంగ్ 10 వేల అడుగుల ఎత్తునఉన్న నగరం.

నేపాలో లోహిత్ డివిజన్‌కుచెందిన అర్మా పరిహద్దుకు 15 మైళ్ళ దూరానగల తిరిటూకా కూడా నేడు మనవారు వదులుకున్నట్లు ప్రకటించబడింది. ఇక్కడ మన సేనలు చైనా దళాల్ని 48 గంటలసేపు ముందుకు రాకుండా అవి శత్రు సేనలకు తీవ్ర నష్టం ఆపాదించిన అనంతరం ఉపసంహరించుకున్నాయి.

చైనావారు లాంగ్‌పూకు పైభాగాన దిశగా 25 మైళ్ళ దూరానగల అపిలా చౌకీ మీద సుబాన్‌సిరి దిశలో అక్కడ కొత్తగా దాడి ప్రారంభించారు. భారీ ఆయుధాలతో యీ దాడి సాగింది. ఈ చౌకీనుండి కూడా మనవారు ఉపసంహరించుకున్నారు. సోమవారంనాడే చైనీయుల వళమైలాంగ్‌పూకు వారు తమ అధనపు బలాలిక తెచ్చి కేంద్రీకరిస్తున్నారు.

మొత్తానికి చైనా దళాలు గత 24 గంటలలో మరో రెండు, మూడు మైళ్ళు చొచ్చుకువచ్చాయి. ఈ దురాక్రమణ అధికంగాసాగిన ప్రాంతాలలో చైనా సేనలు చొచ్చుకువచ్చిన ప్రదేశము మక్ మాహన్ రేఖ నుండి 12 మైళ్ళ వరకుకూడా ఉంది.

లధక్‌లో గాల్వన్ లోయ చౌకీ కూడా చైనావశమైందని గతమూడు దినాలుగా అక్కడితో ఎట్టి సంబంధాలూలేనందున భావించబడుతున్నది. గాల్వన్‌లోయ, పాన్‌గాంగ్ సరస్సుల మధ్యగల చాంగ్‌చెన్ మో చౌకీ నుండి కూడా మన సేనలు తీవ్ర ప్రతిఘటన అనంతరం ఉపసంహరించుకున్నాయి.

ప్రస్తుతం సేనలున్న ప్రదేశం సరిహద్దుగా సంప్రదింపులు

చైనా నూతన ప్రతిపాదనకు భారతదేశ నిరాకరణ

సెప్టెంబరు 8 నాటి స్థానాలకు వెళ్తేనే చర్చలకు అవకాశమని జవాబు

న్యూఢిల్లీ, అక్టోబర్ 24

ప్రస్తుతము సేనలు ఎక్కడ ఉన్నాయో అదేసరిహద్దు రేఖగా సూచిస్తూ భారత - చైనా సరిహద్దు వివాద పరిష్కారానికి చైనా ప్రభుత్వము ఒక ప్రకటనద్వారా మూడంశాల ప్రతిపాదన కావించింది. ఈ ప్రతిపాదనను యథాతథంగా భారత ప్రభుత్వము నేడు నిరాకరించింది. సెప్టెంబరు 8 నాటికి ఎవరెక్కడున్నారో కనీసం అక్కడికైనా చైనా ఉపసంహరించుకోనిదే సంప్రదింపులు సాధ్యపడవని ఇండియా తన ప్రకటనలో స్పష్టం చేసింది.

నేడు పెకింగ్ నుండి ప్రకటితమైన యీ మూడంశాల ప్రతిపాదన యథాతథ అస్పష్టంగా, తప్పుదారిగించునదిగా యుండుటేకాక మోసంతో కూడి యున్నదని విదేశీ వ్యవహారాల మంత్రిత్వ అధికారి తెలిపాడు. చైనా ప్రతిపాదనకు భారతప్రభుత్వం సమాధానమంపుతుందని ఆయన చెప్పాడు. ప్రస్తుతం భారత ప్రభుత్వం ప్రతిపాదనను నిశితంగా పరిశీలిస్తున్నది.

"సరిహద్దు వివాదాన్ని సంప్రదింపులద్వారా శాంతియుతంగానే పరిష్కరించుకోవాలి. అలాగా ప్రస్తుతం రెండుదేశాల సేనలు యెచట యున్నవో అట్టి రేఖను సరిహద్దుగా భారతదేశం అంగీకరించాలి. అట్టి రేఖకు రెండు దేశాల సేనలు 20 కిలోమీటర్లు వెనకతగ్గి యుద్ధంమానాలి" అనునది చైనా ప్రతిపాది. చివ మూడంశాల్లో మొదటిది.

"మొదటి అంశాన్ని భారతదేశం అంగీకరిస్తే రెండు దేశాలమధ్య సంప్రదింపులు జరిగిన తరువాత నూర్పురిశాగంలోని సరిహద్దు రక్షకస్థలులు ప్రస్తుతం వశమందుంచుకున్న రేఖకు ఉత్తరంగా ఉపసంహరించబడతారు. రెండు దేశాలు ఆరేఖనుతుల్లంఘించగూడదు. మధ్య, పశ్చిమ విభాగాలలో మొదటి నుండియున్న సరిహద్దు రేఖగా దీనిని గుర్తించాలి. యుద్ధవిరమణ విషయాలను రెండు ప్రభుత్వాలకు చెందిన అధికారులు సంప్రదించి తేల్చాలి" అనునది రెండవ అంశం.

రెండుదేశాల ప్రధానులుపరస్పరం సంప్రదింపులు జరుపాలనేది మూడవ అంశం. చైనా ప్రభుత్వం శ్రీ నెహ్రూను సంప్రదింపులకు ఆహ్వానిస్తున్నది అయితే దీని ఆమోదయోగ్యం కాకున్నా చైనా ప్రధాని ఢిల్లీలో సంప్రదింపులు జరుపుటకు సిద్ధమేనని తెలుపబడింది.

ఈమూడు అంశాలను ప్రతిపాదిస్తూ నేడిన ప్రకటనలో భారతప్రభుత్వము సంప్రదింపులను ప్రోత్సహించే సైనికులకు యింతకుముందు ఉత్పన్నమైన అశ్వాన్ని కలిగించిందని, అట్టి ఉత్పన్నాలపై భారత సేనలకాకి పూనితే చైనీయులు వెనకకు వెళ్ళాల్సి వచ్చిందని పేర్కొనవలసి.

అసలు సరిహద్దు వివాదముపై యుద్ధము అవసరమైనదే అవసరమే లేదు. అయినా తీవ్రపోరాటం సాగుతున్నందుకు విచారముగా యుంది. చైనా ఒక అంగుళం భూమినిమాడ భారత చివరసేత చూడుడు



"ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ సీం పుచ్చయ్యగారు యీనెల 31 న వాల్తేరులో ఆంధ్ర విశ్వ విద్యాలయం ఇంజనీరింగ్ కాలేజి నూతన హాస్టల్ భవనాలకు ప్రారంభోత్సవం జరిపారు.

ఫ్యాషన్
కన్వెషన్ కూపన్లను
రు
దీపావళికి
బహుమతులుగా యివ్వండి
ఈ బహుమానాన్ని అందరూ మెచ్చుకుంటారు.
A. A.

శ్రీశైలం, పోచంపాడు ప్రాజెక్టులకు గుల్జారీ నివేదికలో అనుకూల్యం

హైదరాబాద్, అక్టో 24

శ్రీశైలం, పోచంపాడు ప్రాజెక్టుల నిర్మాణానికి అనుకూలముగానే గుల్జారీ కమిషన్ నివేదికలో పేర్కొనినట్లు తెలుస్తున్నది. దానిపై రాష్ట్రప్రభుత్వము ఆ రెండు ప్రాజెక్టులకూ మంజూరీఇవ్వవలసిందిగా కేంద్రానికి వ్రాసిందట.

పదిజిల్లాల వివాదంపై గుల్జారీ కమిషన్ సమర్పించిన నివేదికను రాష్ట్ర ఇంజనీర్లు విశదముగా పరిశీలిస్తున్నట్లు తెలుస్తున్నది. అన్ని అంశాలూ తుదముగా పరిశీలించిన పిమ్మట ఇంజనీర్లు తమ నివేదికను రాష్ట్ర ప్రభుత్వానికి అందజేస్తారు. దాన్ని మంత్రిమండలి పరిశీలించగలదు.

గుల్జారీకమిషన్ నివేదికపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాభిప్రాయాన్ని తెలుసుకొనే నిమిత్తము కేంద్ర జల విద్యుత్కమిషన్‌కు చెందిన కొందరు ఇంజనీర్లు రాష్ట్ర ఇంజనీర్లతో చర్చలకయి యీ మాసాంతానికి హైదరాబాద్ రానున్నట్లు కూడా తెలుస్తున్నది.

మొత్తంమీద గుల్జారీకమిషన్ నివేదిక పొరాంతంచూస్తే ఆంధ్రప్రదేశ్ ప్రయోజనాలకు అంత అనుకూలముగానూ లేదనీ మరీప్రతికూలముగానూ లేదని భావించవలసియున్నది.

డిసెంబర్ ఆఖరులో జనవరి మొదట్లోనో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము కొత్తగా ఐదుగురు చీఫ్ ఇంజనీర్లను నియమించాల్సి రాగలదని తెలుస్తున్నది. ఒక చీఫ్ ఇంజనీర్ మహ్మద్ ఉస్మాన్ రిటైరైనారు. శ్రీ రామస్వామి నవంబరు 15వ రిటైరవుతారు. శ్రీ వెంకట్రామన్‌ను కేంద్ర జల విద్యుత్కమిషన్‌కు పంపుతారు. ఈ మూడు భాగీలు నింపడం కాక భారీ విద్యుత్పథకాల ప్రాజెక్టు నిమిత్తము ఒకరు విద్యుచ్ఛక్తి విభాగానికి మరొకరు నీటిపారుదల నిమిత్తము ఇద్దరు చీఫ్ ఇంజనీర్లు నియమించబడవలసి వస్తుంది.

చైనా దురాక్రమణ యెదిరించాలి

ఆంధ్రప్రదేశ్ సోషలిస్టుపార్టీ అధ్యక్షుని విజ్ఞప్తి

హైదరాబాద్, అక్టోబర్ 24

ఆంధ్రప్రదేశ్ సోషలిస్టుపార్టీ అధ్యక్షులు శ్రీ వి. ముకుందారెడ్డిగారు ఇలా ప్రకటిస్తున్నారు. చైనా ప్రభుత్వము అకస్మాత్తుగా భారత సరిహద్దులపై ఉన్న-భారత సైన్యము పైదాడులు జరుపడము- అన్యాయము-అక్రమము-ఈ అమానుష చర్యను భారత ప్రజలు సహించరు. శాంతి శాంతి అని ఒకవైపు అహింసకు శాలువువ్వడము అక్రమాలకు కత్తికట్టటము జరుగుతునే ఉన్నది. ఇది నిజమని చైనాదాడులు నిరూపించినవి. భారత భూభాగాన్ని చైనా ఏనాడో దురాక్రమణ చేసింది. అనాడే భారత ప్రభుత్వము చైనా సైన్యాలను తరిమికొట్టక తప్పుచేసింది.

ఇటి సమయములో పంచశీల వధకము ఈనాటితో వ్యర్థమైనది. భారత ప్రభుత్వం- ప్రజలు లెగించి తమ భూభాగాన్ని ఒకఅంగుళముకూడా చైనా దొంగలకు చిక్కకుండా కాపాడుకోవాలని ఎన్నికష్టాలు వచ్చినా వెనుకంజ వేయక భారతవీరత్వాన్ని నిరూపించుకొనవలయునని మరియు భారత భూభాగ రక్షణకు భారత సైనికులు తమ శక్తివంతముతో పోరాడి చైనా సైనికులను తరిమికొట్టుతారని నమ్ముచున్నాను. ఇదివరకు సరిహద్దులో చనిపోయిన భారత సైనిక వీరులకు నా శ్రద్ధాంజలి సమర్పిస్తున్నాను.

ప్రభుత్వ చర్యల్ని కమ్యూనిస్టులు బలపరుస్తారు

చైనా దురాక్రమణ దృష్ట్యా శ్రీ ఎ. కె. గోపాలన్ ప్రకటన

పాలఘాట్, అక్టోబర్ 24

చైనాదురాక్రమణదారుల్ని తరిమివేయడానికి సరిహద్దుల్ని రక్షించుకోడానికి ప్రభుత్వం కావించే చర్యలన్నింటని కమ్యూనిస్టు పక్షపక్షులైన తాము పూర్తిగా బలపరుస్తామని శపథంచేస్తూ అఖిలభారత కిసాన్ సభ అధ్యక్షుడు పార్లమెంటులోని కమ్యూనిస్టువర్గ నాయకుడునగు శ్రీ ఎ. కె. గోపాలన్ నిన్న ఒక ప్రకటనచేశారు.

మాతృదేశ రక్షణకు తాము అగ్రశ్రేణిలో నిలువగలమని చరిత్రే నిరూపించగలదని కూడా శ్రీ గోపాలన్ అన్నారు.

దేశభక్తి ఏకొన్నివర్గాలకో, ఏకొందరు వ్యక్తులకు పరిమితమైనది మాత్రమేకాదు. అది ప్రతిపురుషుడు, స్త్రీలతో జన్మతఃవస్తున్న గుణంగాగా ప్రతిపౌరుడూ దేశసరిహద్దుల్ని రక్షించుకోడానికి సిద్ధము కావాలి. ప్రజాక్షుత్ప్రతి వారికీ ఉంది అని శ్రీగోపాలన్ తెలిపారు.

చైనా దురాక్రమణచర్య

ఉత్కళ కమ్యూనిస్టు కౌన్సిల్ నిరసన

కటక్, అక్టోబర్ 24

భారత భూభాగముమీద చైనాదళాలు దురాక్రమణ జరిపినందుకు ఉత్కళ కమ్యూనిస్టుపార్టీ చైనా చర్యను నిరసిస్తూ తీర్మానించింది.

పరిస్థితిని అసరాగా తీసుకొని ప్రజల్ని రెచ్చగొట్టి విభేదాలుకల్పించే విధ్వంసక శక్తులను ఎదిరించాలని ఉత్కళ కమ్యూనిస్టు కౌన్సిల్ తీర్మానములో పేర్కొన్నది.

నేపాల్‌కు చైనా సుహృద్భావ ప్రతినిధివర్గం

ఇండియాద్వారా ప్రయాణానికి అనుమతి నిరాకరణ

ఖాట్మండ్, అక్టోబర్ 24

ఖాట్మండ్ చేరవలసి ఉన్న చైనా సుహృద్భావ ప్రతినిధివర్గం ఇండియా ద్వారా ప్రయాణము చేయడానికి అనుమతి నిరాకరించబడినందున ఆ ప్రతినిధివర్గం చైనాకు తిరిగి వెళ్ళవలసినదని నేపాల్ విదేశాంగశాఖ నిన్న ఇక్కడ ప్రకటించింది.

గత గురువారంనాడు పెకింగ్‌లో బయలుదేరిన చైనా ప్రతినిధివర్గము రంగూన్ చేరగానే వారు ఇండియా ద్వారా ప్రయాణము చేయడానికి అనుమతింపబడరని తెలుపబడింది.

ఖద్దరుపై ప్రత్యేక రిబేటు

హైదరాబాద్, అక్టో 24

ఆంధ్రప్రదేశ్ ఖాదీ,గ్రామ పరిశ్రమలబోర్డు ఖద్దరు బట్టలపై 45 రోజులపాటు రిబేటు ఇవ్వనిర్ణయించిన శాలాన్ని-యీ కింద తెలిపిన విధంగా రెండుగా విభజించి మామూలుగా ఇచ్చే 20 న.పై.ల రిబేటు గాక 5 న.పై.ల ప్రత్యేక రిబేటును కూడా ఇవ్వనిర్ణయించింది. 1. గాంధీజయంతి సందర్భముగా 2.10-62 నుంచి 4.11-62 వరకు. 2. సంక్రాంతి 2-1-63 నుంచి 12-1-63 వరకు.

శుభకృత్ సం॥ ఆశ్వయుజ బ॥ ద్వాదశి ఉ 11-15 ఉ భ రా 8-29 ఉ వ 8-28 మొ: 10-21 వరకు (శాలివాహన శకము: 9-8-1884) 25-10-1962 గురువారము

"వినుమ లసుండును గర్వియు ననర్థభాషియును మత్సరాలీఢుఁడుఁ గ్రోధనుఁడును గావలవదు శక్త్యనురూపతఁ జేయవలయు నాతిథ్యంబున్."

—భారతము (శాంతి)

గోలకొండపత్రిక

ఫోన్ నెం. 35280

25 అక్టోబర్ 1962 గురువారము

అణ్వస్త్ర పరీక్షలు - ప్రపంచ శాంతి

—[0]—

మూడు వేలమంది గాంధీ శాంతి సంస్థ ఆధ్వర్యమున ఢిల్లీలో జరిగిన అణ్వస్త్ర వ్యతిరేక మహాసభలో

అణు ఆయుధాలను నిషేధించవలెనని అణ్వస్త్ర పరీక్షలను విరమించవలెనని కొన్ని నిర్ణయాలు చేయబడినవి. అణ్వస్త్ర వ్యతిరేక మహాసభలో తీర్మానించిన విషయాలను, చేసిన నిర్ణయాలను అమెరికా అధ్యక్షుడు మిస్టర్ కెన్నెడీ, సోవియట్ రష్యా ప్రధాని మిస్టర్ కృశ్చేవ్‌లకు వివరించి వారిచే అణ్వస్త్ర పరీక్షలను విరమింపజేయుటకు రెండు ప్రతినిధి వర్గాలు ఆయా దేశాలకు బయలుదేరి వెళ్ళి తిరిగి వచ్చినవి. అమెరికాకు వెళ్ళిన గాంధీ శాంతిసంస్థ ప్రతినిధి వర్గానికి శ్రీ చక్రవర్తి రాజగోపాలాచారిగారు నాయకత్వము వహించినారు. మాస్కోకు శ్రీ ధేబర్ నాయకత్వమున వెళ్ళిన ప్రతినిధి వర్గానికి రష్యా ప్రధాని అణ్వస్త్ర పరీక్షల విరమణయెడ తమ సుముఖతను ప్రకటించినట్లు తెలియవచ్చినది. అమెరికా అధ్యక్షుడు కెన్నెడీ తమను కలిసిన ప్రతినిధి వర్గముతో వెంటనే తాము అణ్వస్త్ర పరీక్షలను విరమించగలమని చెప్పకపోయినప్పటికిని మొత్తముమీద సూత్రప్రాయముగానైనా అణ్వస్త్ర పరీక్షలను విరమించగలమన్న అభిప్రాయమునే వెల్లడించినారు. ఇందుకు సంతోషించవలసినదే. గాంధీ శాంతి సంస్థ ప్రతినిధివర్గాలు రెండును అమెరికా, రష్యాదేశాలయందు గణనీయమైన ఫలితాలను సాధించగలిగినవని చెప్పవచ్చును. ఈ ప్రతినిధి వర్గాలవారి కృషి అభినందనీయమైనది.

అమెరికాకు వెళ్ళిన ప్రతినిధి వర్గానికి నాయకత్వము వహించిన శ్రీ రాజగోపాలచారిగారు ఐక్యరాజ్యసమితి ప్రధానకార్యదర్శిని, ఐక్యరాజ్యసమితి అధ్యక్షుని, లండన్‌లో బ్రిటిష్ ప్రధాని మాక్మిలన్‌ను గూడ కలుసుకొని అణ్వస్త్ర పరీక్షల విరమణ విషయము సంభాషణలు జరిపినారు. సర్వత్రా అణ్వస్త్ర పరీక్షలకు వ్యతిరేకత కనుపించినదని, అధ్యక్షుడు కెన్నెడీతోను, బ్రిటిష్ ప్రధాని మాక్మిలన్‌తోను తమ సంభాషణలు సంతృప్తికరముగా సాగినవని శ్రీ రాజాజీ ప్రతినిధి వర్గము భావించుచున్నది. ఈ సంవత్సరము అనగా 1962 సంవత్సరాంతములోగా అణ్వస్త్ర పరీక్షలు విరమింపబడగలవన్న ఆశాభావమును గూడ శ్రీ రాజాజీ ప్రతినిధివర్గము వెల్లడించినది. బహుశః అమెరికా అధ్యక్షుడు కెన్నెడీ, బ్రిటిష్ ప్రధాని మాక్మిలన్‌లు తమతో జరిపిన సంభాషణల సందర్భమున వెల్లడించిన అభిప్రాయాలను ఆధారముగా చేసుకొని రాజాజీ ప్రతినిధివర్గము యిట్టి ఆశాభావమును వ్యక్తీకరించియుండవచ్చును.

అణ్వస్త్ర పరీక్షల విరమణ కంటెను ముదావహమైన విషయము ప్రపంచశాంతి కొరకు జరుపు ప్రయత్నాలలో మరొకటి లేదని చెప్పవచ్చును. అయితే అది పూర్తిగా కార్యరూపము దాల్చనంతవరకు నమ్ముటకు వీలులేని పరిస్థితులు యీనాడు ప్రపంచములో వ్యాపించియున్నవి. అమెరికా, రష్యాలకు పరస్పర విశ్వాసము కలుగనంతవరకు అణ్వస్త్ర పరీక్షలుగాని, నిరాయుధీకరణగాని సాధ్యమయ్యే పనులుగావు. ఈ రెండు పనులు సాధ్యమగానంతవరకు ప్రపంచ శాంతికి అవకాశము లేదు. క్యూబా, బెర్లిన్ సమస్యలు గుండెలపై కుంపటివలె పరిణమించినవి. క్యూబా, బెర్లిన్ సమస్యలు యేక్షణములోనైనా అగ్నిపర్వతాలవలె బ్రద్దలు కావచ్చును. అమెరికా, రష్యాలు తాలుపెట్టే యుద్ధాలు అణ్వస్త్ర యుద్ధాలుగా మారినా మారవచ్చును. అందువలన ప్రపంచములో యీనాడు సత్వరముగా జరుగవలసిన కార్యము అణ్వస్త్ర పరీక్షల విరమణ; నిరాయుధీకరణ అణ్వస్త్ర పరీక్షల విరమణ వెనువెంటనే సాధ్యమగాగలదు. ఒకవైపున కొత్త ఆయుధాల ఉత్పత్తి జరుగుచుండగా మరొకవైపున నిరాయుధీకరణ అన్నది అర్థములేని విషయము. గాంధీ శాంతి సంస్థ కృషి ఫలించి అణ్వస్త్ర పరీక్షల విరమణ జరుగగలదని ఆశించుచున్నాము.

నవంబర్ 19నుండే పార్లమెంటు సమావేశం

న్యూఢిల్లీ, అక్టోబర్ 24

పార్లమెంటు నిర్ణీతతేది ప్రకారమే నవంబర్ 19వ తేదినుండి సమావేశమవుతుందని ప్రధాని నెహ్రూ ఒక కాంగ్రెస్ ఎం. పి. కి తెలిపారు. విదేశవ్యవహారాలపై కాంగ్రెసు స్టాండింగు కమిటీ మరియు కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ కార్యవర్గ సమావేశాలు ఈనెల 26న సమావేశపరుస్తున్నారు.

ప్రధానితో యు. ఎస్. యు. కె. రాయబారుల సమావేశం

న్యూఢిల్లీ, అక్టో 24

యు. ఎస్. రాయబారి గాల్‌బ్రైత్ నిన్న ప్రధాని నెహ్రూను కలసి ఇండియా చైనా సరిహద్దు పరిస్థితి పై సంప్రదించారు. గాల్‌బ్రైత్ విదేశాంగశాఖ కార్యదర్శి ఎం. కె. దేశాయిని కలిశారు.

ఢిల్లీలోని జపాన్ రాయబారి డాక్టర్ కాటోమట్సు చైనా గూడా విదేశాంగశాఖ కార్యదర్శిని నిన్న కలిశారు. బ్రిటిష్ హైకమిషనర్ పాల్ గోరిబూత్ గూడా ప్రధాని నెహ్రూను నిన్న కలిసి సరిహద్దు పరిస్థితిపై సంప్రదించారు.

చైనా ఉత్పన్నమైన సరిహద్దు వివాదములో బ్రిటిష్ ప్రధాని మాక్మిలన్ ప్రధానినెహ్రూకు సానుభూతిని తెలిపారు. భారతదేశానికి తను నపోర్టు సర్వదా ఉండగలదన్నారు.

మలయా ప్రధాని పూనా ప్రయాణం

నగరంలో ఒక్కరోజు కుశాసాగా గడిచిందని వెల్లడి

హైదరాబాద్, అక్టో 24

నిన్న ఉదయము యిచటికి వచ్చిన మలయాప్రధాని టుంకు అబ్దుల్ రహమాన్, ఆయన బృందం నేడు ఉదయం 9-30 గంటలకు పూనాకు వెళ్ళారు.

విమానం బయలు దేరుటకు 15 నిమిషాలు ముందే విమానాశ్రయానికి చేరిన ప్రధానికి ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి, శ్రీమతి నాగరత్నము, సైనిక, పోలీసు ఉన్నతాధికారులు స్వాగతంచెప్పారు. వీరేగాక రాష్ట్రమంత్రులు, శాసనసభాపతి, శాసనమండలి అధ్యక్షులు డిప్యూటీ మేయర్, యం.పి.లు, యం.యల్.ఏ.లు, అధికార ప్రముఖులు ప్రధానికి వీడ్కోలిచ్చారు.

హైదరాబాద్‌లో గడిపిన ఒకరోజు మిక్కిలి కుశాసగా గడిచిందని శ్రీ అబ్దుల్ రహమాన్ విలేఖరులతో చెప్పారు.

భారత, మలయా జాతీయ పతాకాల నెగురవేసి రెండుదేశాలజాతీయ గీతాలను సైనిక బ్యాండు ఆలాపిస్తుండగా మలయా ప్రధాని సైనికవందనము స్వీకరించారు. విమానములో యెక్కుటకు ముందు పలువురాయనను పుష్పమాలలతో ముంచివేశారు.

ప్రధాని నగరంలో నుండగా తీసిన ఛాయాచిత్రాలతో కూడిన ఆల్బం నొకదానిని సమాచారశాఖ ఆయనకు బహూకరించింది.

టుంకు అబ్దుల్ రహమాన్ నిన్న యిచటికి వచ్చిన తర్వాత మొట్టమొదటి కార్యక్రమం నిజాం నవాబును కలియుటే. ఇచటికి రాగానే భోజనం చేసి సాయంత్రం 4-30 గంటల వరకు దిల్‌కుష్ అతిథి గృహంలో గడిపారు. ప్రధాని కింగ్‌కోఠికి చేరగానే ప్రాసాదభవనంలో నిజాంనవాబు, ఆయన అల్లుడు, ఆర్థిక సలహాదారు మరి కొందరు యితర అధికారులు స్వాగతము చెప్పారు. 20 నిమిషాలపాటు నిజాముతో గడిపి ఆబిడ్స్‌లోని కుటీర పరిశ్రమల విక్రయశాలను చేరారు. అంతకు ముందు ఆబిడ్స్‌కోఠి వచ్చిన అబ్దుల్ రహమాన్ భార్యకూడా విక్రయశాలదగ్గర వారిని కలుసుకున్నది. విక్రయశాలలో యెన్నో వస్తువులను వారు కొన్నారు

ఆతర్వాత చార్మినార్‌ను, మక్కా మసీదును, పాలార్ జంగ్ ప్రదర్శనశాలను దర్శించి ప్రధాని బృందము రాత్రి ముఖ్యమంత్రి బసకుచేరినందుగుడిచింది. పాలార్ జంగ్ ప్రదర్శనశాలలోని వస్తువులను ప్రధాని మిక్కిలి ప్రశంసించారు.

సమితిలో కమ్యూనిస్టు చైనా సమస్య

సోవియట్ కొమిన్‌టాంగ్ ప్రతినిధుల వాదనలు

న్యూయార్క్, అక్టో 24

సమితి జనరల్ అసెంబ్లీలో పెకింగ్ ప్రభుత్వాన్ని సమితి గుర్తించాలని సోవియట్ ప్రతినిధి వలేరియన్ జోరిన్ చర్చను ప్రారంభించినప్పుడు ఇండియా చైనా సరిహద్దుల్లో జరుగుతున్న పోరాటాన్ని ప్రస్తావించలేదు. పెకింగ్ ప్రభుత్వానికి సమితిలో అర్హమైన స్థానం ఇవ్వనంత వరకు రష్యా భద్రతా మండలి విస్తరణసమితి నిబంధనావళి మార్పునకు అంగీకరించబోదన్నారు.

కొమిన్‌టాంగ్ ప్రతినిధి లియుచిఫ్ మాట్లాడుతూ పెకింగ్ ప్రభుత్వం అనియాలోని తన పొరుగు దేశాలపై దురాక్రమణ చర్యల సాగిస్తున్నదని భారత దేశాన్ని గూడా అది వదలలేదని అన్నారు. సోవియట్ ప్రతినిధి వాదనను విమర్శించుతూ ఇతనుచైనా దుశ్చర్యల దాసి పొరుగు దేశాల కనిపెట్టి వ్యవహరించాలన్నారు.

పుష్టిగల వారందరికి సైనిక శిక్షణ

పంజాబ్ ప్రభుత్వ నిర్ణయం

చండీగఢ్, అక్టో 24

పంజాబ్‌లోని పుష్టిగల వారందరికి రాష్ట్రప్రభుత్వం ప్రస్తుత చైనాదురాక్రమణావసర పరిస్థితిలో సైనిక శిక్షణ ఇవ్వడానికి నిర్ణయించింది.

నిన్న పంజాబ్ మంత్రి మండలి సమావేశమై రాష్ట్రంలో వ్యావసాయిక పారిశ్రామికాభివృద్ధుల్నికూడా పెంచాలని నిర్ణయించింది.

ధరల్ని పెరుగనీ కుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ముఖ్యమంత్రి శ్రీ ప్రతాపసింగ్ కైరాన్ పేర్కొంటూ బ్లాక్ మార్కెట్ వ్యాపారస్తుల పట్ల తీవ్ర చర్యలు తీసుకోబడగలవని హెచ్చరిక చేశారు.

రేడియో లైసెన్సుల పద్ధతి వికేంద్రీకరణ

లైసెన్సుల పునరుద్ధరణ నవంబరు 1టవ తేదీనుంచి ప్రారంభం

న్యూఢిల్లీ, అక్టో 24

రేడియో వ్యాపారుల పొసెషన్ లైసెన్సులు, వ్యాపారుల కమర్షియల్ రేడియో లైసెన్సులు, ప్రదర్శనకు యిచ్చే లైసెన్సులు 1962 నవంబరు 1టవ తేదినుంచి పట్టణాలలోని హెడ్ పోస్టాఫీసు లేక ప్రధాన తపాలా కార్యాలయం హెడ్ పోస్టాఫీసు లేని పట్టణాలలో జారీచేస్తుంది. ఆ లైసెన్సుల పునరుద్ధరణ కూడా ఆ కార్యాలయమే నిర్వహిస్తుంది.

వ్యాపారులు కాని వారి పొసెషను లైసెన్సులు హెడ్ పోస్టాఫీసు నుంచీ, సబ్ పోస్టాఫీసుల నుంచీ జారీచేస్తారు.

పైరశాల లైసెన్సుదార్లు మండల అధికారులవద్ద నుంచి డిమాండు నోటీసులు వచ్చేవరకూ వేచివుండక తమ లైసెన్సుల పునరుద్ధరణకు తమ పట్టణాలలోని అధికారం పొందిన పోస్టాఫీసులకు దరఖాస్తులు పంపాలి. పరిసారకయంత్రాలు కావాలనుకునేవ్యాపారేతరులకు పొసెషన్ లైసెన్సులూ, ప్రసారక యంత్రాలు, రేడియోపెట్టె వ్యాపారం చేయదల్చిన వ్యాపారులకు పొసెషన్ లైసెన్సుల పునరుద్ధరణ ఎప్పటివలె మండలాధికారులే చేస్తారు. అట్టి వ్యాపారులకు కమర్షియల్ రేడియో లైసెన్సులు, డిమాన్‌స్ట్రేషన్ లైసెన్సులు మాత్రం మండలాధికారులు యిచ్చిన పొసెషన్ లైసెన్సులు ఆధారంగా అధికారం పొందిన పోస్టాఫీసులే జారీచేస్తాయి. ఆ లైసెన్సుల పునరుద్ధరణ కూడ ఆ పోస్టాఫీసులే నిర్వహిస్తాయి.

లైసెన్సులేకుండా రేడియోసెట్టు వుంచుకోడంగాని వాడుక చేయడంగాని 1885 భారత టెలిగ్రాఫ్ చట్టం, 1933 ఇండియన్ వైర్లెస్ టెలిగ్రాఫీ చట్టాలకు విరుద్ధం.

కొనసీమ మత్స్య పరిశ్రమ

అభివృద్ధికి మాస్టర్ ప్లాన్

హైదరాబాద్, అక్టో 24

అమలాపురంలోని కొనసీమ జాలర్ల కేంద్ర సహకార సంఘం ప్రతినిధివర్గం సభ్యులు నగరానికివచ్చి తూర్పు గోదావరిజిల్లా ప్రాంతంలోని కొనసీమలో మత్స్య పరిశ్రమాభివృద్ధికై సమీకృత మాస్టర్ ప్లానును ముఖ్యమంత్రికి సమర్పించారు. మత్స్యశాఖ సంతోషించి ఈ ప్లానును రూపొందించారు. ఈ ప్రాంతం మత్స్య పరిశ్రమాభివృద్ధికి సంబంధించిన అన్ని విషయాలను ఇందులో ఉదాహరించారు. యీ ప్రాంతంలోని ప్రముఖ రాజకీయ నాయకులు, సహకారోద్యమ నాయకులు ఈ పథకము తయారు చేయుటలో తమ సహాయ సహకారాలను అందజేశారు.

రేడియో స్టేషన్‌లో దొంగతనం

హైదరాబాద్, అక్టో 24

హైదరాబాద్ రేడియోస్టేషన్‌లో నిన్న దొంగతనం జరిగింది. ఒక ఆంప్లిఫయర్, ఒక ప్రొజెక్టర్ లెన్సు, కొన్ని రేడియోలు దొంగిలించబడినవి. వీటి విలువ రు. 4 వేలుంటుందని అంచనా. పోలీసు దొంగలకై గాలిస్తున్నది.

రు. 100 దొంగనోటు

ఈమధ్య యెవరో కొందరు ఒక నూరురూపాయల దొంగనోటును ప్రైవేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో మార్చుకున్న ఉదంతం నేడు తెలియవచ్చింది. డబ్బును సరిచూచుకున్న సందర్భంలో అధికారులు దొంగనోటును గుర్తించి పోలీసుకు తెలియజేశారట.

హైదరాబాదు మోటారు యూనియన్

హైదరాబాద్, అక్టోబర్ 24

మధ్యప్రదేశ్ మోటార్ ఆపరేటర్లు జరుపుతున్న ఆందోళనకు సానుభూతి సూచకముగా హైదరాబాదు మోటార్ యూనియన్ ఆధ్వర్యాన మొన్న సమ్మె జరిగింది. ఈ సందర్భములో గత నాయంత్రము నిర్వహించబడ్డ ఊరేగింపులో వందలాది లారీలు, బస్సులతోపాటు వాటి యజమానులు పిల్చుందిపాల్గొన్నారు. ఇందాదీనిలో మోటార్ యూనియన్ నాయకులుకూడ ఉన్నారు.

దేశ రక్షణకై సర్వస్వం త్యాగం

పలుతావుల్లో రక్తం, శ్రమ, సంపత్తి సైనికులకు సహాయంగా ఇవ్వడానికి శపథాలు

న్యూఢిల్లీ, అక్టో 24

చైనాదురాక్రమణను తొలగింపజేయడానికై రక్తదానం, సంపత్తిదానం, శ్రమదానం కావించడానికి తాము సంసిద్ధంగా ఉన్నామంటూ అన్ని జీవన రంగాలకు చెందిన ప్రజలూ శపథాలు చేశారు.

విద్యార్థులు, శాసనసభ్యులు తదితరులు యీ శపథాలు చేసిన వారిలో ఉన్నారు. తాము సేవలో చేరడానికి వీరు సంసిద్ధతను తెలియజేశారు. కార్మికులు తాము ప్రస్తుత డిమాండ్లన్నింటని వాయిదావేసుకొని దేశంలో యుద్ధ ప్రమాదం తగ్గేవరకూ ఎటువంటి సమ్మెలకూ పూనుకోకుండా ఉత్పత్తి హెచ్చింపునకు ప్రకటన తామని వాగ్దానాలు చేశారు.

స్వాతంత్ర్యానంతరం తొలిసారిగా ఎదురైన యీ ఘోరప్రమాదం నుండి దేశాన్ని కాపాడి స్వాతంత్ర్యాన్ని పరిరక్షించుకోడానికై తమ పూర్తి సహాయ సహకారాల్ని ప్రకటిస్తూ ప్రజలు విద్యాసాలు జరిపినట్లు దేశం నలుమూలల నుండి వార్తలు వస్తున్నాయి.

రాజస్థాన్ శాసనసభ్యులు తమ వేతనాల్లో 6వ శాతం మొత్తాన్ని ముఖ్యమంత్రి సైనిక సహాయతా నిధికి సమర్పించ నిశ్చయించారు. మంత్రిగా ఉన్న మాజీ సంస్థానాధిపతి తన ప్రివీ పర్సులో 15 శాతం కోతను ప్రకటించారు. (అంటే వెలకు 170 రూపాయలుకోత ప్రకటించబడిందన్నమాట.)

ఢిల్లీలోని జాతీయ చిన్న పరిశ్రమల కార్పొరేషన్ నిల్వాది ప్రతివెలవెయ్యి రూపాయలు చిన్న మొత్తాలపొదుపు ఉద్యమానికై ఇవ్వడానికి నిర్ణయించారు. కలకావడిన్న పనులన్నింటని రెండువేలల్లోగా పూర్తిగా నిర్వహిస్తామనికూడా వీరు వాగ్దానం చేశారు. సిమ్లా, ధర్మశాల, అలహాబాద్, బూఢియానా, డెహ్రాడూన్, జమ్మూ, శ్రీనగర్, శాన్పూర్‌లలో కూడా ప్రజలు ప్రభుత్వాన్ని సంపూర్ణంగా బలపరుస్తూ శపథాలు చేశారు.

పంజాబులో చాలమంది ఒకరోజు జీతాన్ని సైనికుల సహాయతా నిధికి సమర్పించడానికి నిశ్చయాన్ని ప్రకటించారు. చాలమంది రక్తదానం చేయడానికి కూడా సంసిద్ధతను ప్రకటించారు.

చైనాదురాక్రమణ తొలగిపోయే వరకూ తమ జీతాల్లో 6 మంది 1 శాతంవరకూ కోతను అమలు పరుచుకుంటూపునరావాసశాఖలో సుమారు 20 మంది ఉద్యోగులు నిర్ణయం ప్రకటించారు. పునరావాసశాఖ మూడో తరగతి, పాల్గోతరగతి ఉద్యోగులు సమాజేశమై ఒకరోజు లేక వేతనాన్ని దేశరక్షణకు ఇవ్వనంకల్పించారు.

జవాన్ల నిధి నిమిత్తం ఢిల్లీపాల వధకం ఉద్యోగులుకూడా కొంత విరాళాలివ్వడానికి నిర్ణయించుకున్నారని తెలుస్తున్నది.

క్షత్రియసంఘంవారు దేశరక్షణకు పోరాడే నిమిత్తం వారం దినాలలో 10 వేలమందిని పంపగలమని సంసిద్ధతనుప్రకటించారు. వీరుపంపేవారిలో సైనిక శిక్షణ పొందిన వారు కూడా ఉన్నారట.

అజామాబాదులో సోడియం సిలికేట్ ఫ్యాక్టరీ

రాష్ట్ర లఘుపరిశ్రమలమంత్రిచే ప్రారంభోత్సవం

హైదరాబాదు అక్టో 24

అజామాబాదు పారిశ్రామికవాడలో ఏర్పాటుచేయబడ్డ సోడియం సిలికేట్ ఉత్పత్తిపరిశ్రమల మంత్రి డా॥ ఎం.ఎస్ లక్ష్మీనరసయ్య నిన్న ప్రారంభోత్సవం చేశారు. ఈ ఫ్యాక్టరీలో ప్రతివెల 450 సోడియం సిలికేట్ జారల్స్ ఉత్పత్తి చేయబడతాయి. ఫ్యాక్టరీ ప్రారంభోత్సవ సభకు లెజిస్లేచర్ కాంగ్రెస్ పార్టీ ఉపనాయకులు శ్రీ ఎర్రం సత్యనారాయణ అధ్యక్షతవహించారు. శ్రీయుతులు అల్లాపెంటయ్య ప్రభృతులు, ప్రభృతులు అతిథులకు స్వాగతం చెప్పారు.

ఒరిస్సా శాసనసభ తీర్మానం

కాంగ్రెసు హైకమాండువర్గాల ఆశ్చర్యం

న్యూఢిల్లీ, అక్టో 24

చైనాదురాక్రమణపరిస్థితిదృష్ట్యా కేంద్రంలోను, రాష్ట్రాలలోను జాతీయ ప్రభుత్వాన్ని యేర్పాటుచేయాలంటూ ఒరిస్సాశాసనసభలో కావించబడిన తీర్మానంవల్ల కాంగ్రెసు హైకమాండువర్గాలు ఆశ్చర్యం వెల్లడించాయి. ఈప్రతిపాదన ట్ల నిర్లక్ష్యము చూపబడుతున్నది కూడా.

ఈ తీర్మానాన్ని గురించి కాంగ్రెస్ హైకమాండ్ వర్గాలతో ఏమీచర్చించబడలేదని కూడా తెలుస్తున్నది.

ఒరిస్సా శాసన సభలో కావించిన తీర్మానాన్ని స్వతంత్రపార్టీఅధ్యక్షుడు ఆచార్య రంగా అభ్యర్థించాడు.

పెకింగు కథనానికి ప్రాధాన్యం

పాకిస్తాన్ పత్రికలు, రేడియో ప్రచారం

కరాచీ, అక్టో 24

పాకిస్తాన్ పత్రికలు, రేడియో కూడా పరేపరే చైనా - ఇండియా సరిహద్దు వివాదాన్ని చర్చించడంలో పెకింగ్ ప్రకటనలకే ప్రాధాన్యమిస్తున్నాయి.

"భారతసేనల దాడికి చైనాతిప్పికొట్టింది" "ఢిల్లీ దళాలనుండి 7 చౌకీల్ని స్వాధీన పరచుకొంటే" అంటూ పత్రికలు శీర్షికలు పెట్టాయి. పాకిస్తాన్ రేడియోలో చైనా కొత్తగా జవాబు దాడి ప్రారంభించినట్లు ప్రకటించబడింది.

మక్‌మాహన్ రేఖను దాటి వచ్చిన చైనాకు ప్రతిఘటన

జాతీయావత్తూ ప్రభుత్వం వెనుక నిలువాలని ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టు కౌన్సిల్ కార్యదర్శి శ్రీ రాజశేఖరరెడ్డి ప్రకటన

హైదరాబాదు, అక్టోబర్ 24

ఇండియా, చైనాల సరిహద్దుగా భారత కమ్యూనిస్టు పార్టీ మక్‌మహాన్ రేఖను పరిగణిస్తుందన్నదాన్ని అతిక్రమించడం విరమించబడవలసినది దురాక్రమణను తొలగించవలసినదీ కాగలదని ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టు కౌన్సిల్ కార్యదర్శి శ్రీ నీలం రాజశేఖరరెడ్డి నేడు ప్రకటన చేశారు.

ఇండియావంటి తటస్థ దేశం మీద దండయాత్రకు పూనుకొని చైనా కమ్యూనిస్టులు అనుసరించిన సాహసోపేత జాతీయాదాయాన్ని తాను ఒక కమ్యూనిస్టుగా నిరసిస్తున్నానని కూడా శ్రీ రాజశేఖరరెడ్డి అన్నారు.

సామ్రాజ్యవాదుల కారి నుండి ప్రపంచాన్ని కాపాడడానికి అవసరమయిన ఐక్యతను అందుకయి కృషిని విడవాడి తమ విప్రతిపత్తిశాంతను తీర్చుకోడానికి పూనుకుంటున్నారనికూడా శ్రీ రాజశేఖరరెడ్డి అన్నారు. దేశరక్షణకయి భారతప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు వారు బలపరిచారు.

తమఅక్రమ సరిహద్దు క్లెయిముల్ని చైనావారు హింసద్వారా సాధించుకోజూడడాన్ని శ్రీ రాజశేఖర రెడ్డి ఖండించారు. వారి దురాక్రమణను కప్పిపుచ్చుకోడానికే ఇండియా దురాక్రమణకు పూనుకుంటున్నట్లు చైనా పేర్కొంటున్నదని ఆయన అన్నారు.

కాగా ప్రజలలకా వదుంకట్టి నిలబడి దురాక్రమిత ప్రాంతాన్ని తిరిగి సాధించాలనిధరలు పెంచితఆవసరవసరయములో లాభాలుతీసే తత్వాన్ని ఎవరూ ప్రదర్శించరాదని కూడా శ్రీ నీలం రాజశేఖరరెడ్డి ప్రకటించారు. ఈ క్లిష్టపరిస్థితిలోకూడామత తటస్థ విధానం మారదన్న ప్రధాని శ్రీ నెహ్రూ ప్రకటనను ఆహ్వానిస్తూ శ్రీ రాజశేఖరరెడ్డి భయోత్పాతంగాని బేధర్యా తత్వంగాని లేకుండా దురాక్రమణదారును ప్రతిఘటించడానికి సన్నద్ధుల మౌదామని తన ప్రకటనలో వివరించారు.

నగర కమ్యూనిస్టుపార్టీ దృఢనిర్ణయం

భారత సరిహద్దులను చైనా సైనిక దళాలనుంచి విముక్తి చేయుటకయి ప్రభుత్వం తీసుకొంటున్న చర్యలకు దోహదం చేయవలసిందని ప్రధాని శ్రీ నెహ్రూ దేశప్రజలకు చేసిన విజ్ఞప్తిని పూర్తిగా సమర్థించుటకు నగర కమ్యూనిస్టుపార్టీ కార్యవర్గం నిన్న నిశ్చయించింది.

భారత సరిహద్దులపై చైనా సైనిక దళాలు జరుపుతున్న దురాక్రమణవ్యతిరేకం భారతజాతికి సంబంధించినసమస్యగా రూపొందిందన్న అభిప్రాయాన్ని స్థానిక కమ్యూనిస్టుపార్టీ కార్యవర్గము వ్యక్తం చేసింది. భారతదేశ భద్రత దృష్ట్యా దేశ సరిహద్దులను పరిరక్షించుటకు కమ్యూనిస్టులు కృషిచేయ నిశ్చయించినట్లు పార్టీ కార్యవర్గం తెలియచేసింది.

ఇకముందు పార్టీప్రాతిపదిక తోనే అన్నిఎన్నికలు

పి.సి.సి. కి సిఫారసు చేయాలని హైదరాబాదు డి. సి. సి. కార్యవర్గ నిర్ణయం

హైదరాబాద్, అక్టోబర్ 24

హైదరాబాద్ జిల్లాకాంగ్రెసు కమిటీ కార్యవర్గము నిన్న సమావేశమై భారత భూభాగముపై చైనా దురాక్రమణను నిర్ధసించి వజ్రంవలె అభేద్యముగా నిలిచి దేశరక్షణకు త్యాగాలు చేయుటకు సిద్ధపడవలసిందిగా ఉద్బోధిస్తూ తీర్మానము చేసింది.

సరిహద్దులో పోరాడుతున్న మన సేనల

ఆకాశవాణి

హైద్రాబాద్-ఎ

405.4 మీ (741 కిలోసై)

అక్టోబర్ 23 శుక్రవారము

ఉ: 6-30 సుప్రభాత్, 6-35 భక్తి రంజని (శ్రీ వేంకటేశ్వర గద్యం, కొలువు), 6-55 కార్యక్రమ వివరణ, 7-00 తె-వా, 7-15 గాంధీ మార్గము (విజయవాడ నుండి రిలే), 7-30 హిందూస్థానీ సంగీత కిరణ, 7-45 శాస్త్రీయ సంగీత్, 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30 వేణుశ్రీరామ శర్మ, 9-00 వర్తమాన సమాప్తి.

మ: 11-40 మాధ్యమిక పాఠశాలలకు (విజయవాడ నుండి రిలే), 12-10 మాధ్యమిక పాఠశాలలకు (ఉర్దూ), 12-30 కార్మికుల కార్యక్రమము, (విజయవాడ నుండి రిలే). 1-00 స్త్రీ వసంత్ (హిందీ). 1-30 లేగం అఖ్తర్: తుమ్రీ, 1-50 తె-వా, 2-00 హైదరాబాద్ ఎ వలె, 2-10 ఉ-వా, 2-20 హైదరాబాద్ బి వలె, 2-30 ప్రసార సమాప్తి.

సా: 6-00 స్థానిక వార్తలు 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 మరాటి భోతలకు, 7-00 తె-వా, 7-15 గాంధీజీ (హిందీ). 7-30 రేడియో సంగీత పరిషత్ (ముఖాన్ నుండి రిలే). 9-00 ఆం-వా, 9-15 ఉ-వా, 9-30 హైదరాబాద్ బి వలె, 9-45 ఫిల్ ఫిల్ జాతీ సంగీత రూపకము రచన: కమల్ ప్రసాద్ కమల్ సమర్పణ: రూప్‌లాల్, 10-15 హైదరాబాద్ బి వలె, 11-00 వాతావరణ సూచన, వర్తమాన సమాప్తి.

హైద్రాబాద్-బి

89.42 మీ (8365 కిలోసై)

ఉ: 6-30 హైదరాబాదు ఎ వలె, 7-45 వర్తమాన సమాప్తి.

49.02 మీ (6120 కిలోసై)

8-00 హైదరాబాదు ఎ వలె, 9-00 వర్తమాన సమాప్తి.

42.02 మీ (7140 కిలోసై)

మ: 11-40 హైద్రాబాదు ఎ వలె, 12-10 వయోలిన్: నీలయవిద్యాంసుడు, 12-30 హైదరాబాద్ ఎ వలె. 1-00 బుర్రి లక్ష్మీనాయుడు, 1-30 హైద్రాబాద్ ఎ వలె, 2-00 వాతావరణ సూచన, 2-20 హైదరాబాద్ బి వలె, 2-30 వర్తమాన సమాప్తి.

దీపావళి టపాకాయల అమ్మకం

వాకాయణగూడ వై. ఎమ్. సి. ఎ. సెంటర్‌లో వెంకట్రామ & కంపెనీ బిల్డింగ్స్ ప్రక్కన ఖాళీ స్థలంలో టపాకాయల దుకాణములు పెట్టి దీపావళి మందుసామగ్రిలు అమ్మబడుచున్నవి.

మా వద్ద అన్నిరకముల టపాకాయలు సరసమైన ధరలకు దొరుకును. మా యందు విశ్వాసంతో తమకు కావలసిన వాటిని వెంటనే కొనండి.

ఎస్. భాస్కరరావు

టపాకాయల దుకాణం నెం. I

దీపావళికి కొనండి

రామ్ డ్రెసెస్

మేలు రకపు దుస్తులు

ఉలెన్, నూలు, చెరిలైన్‌లో అందమైనవి.



మిక్కుటమైన తృప్తిపరచుటే మా ఉద్దేశ్యము

ఒక పర్యాయంచూచి తృప్తి పొందండి.

సేల్స్ అండ్ షోరూమ్

సుల్తాన్‌బజార్ హైద్రాబాద్. A. A.

విజయవంతమైన 14 వ వారము!

మూతన కథా వస్తువును చూడండి.

ఫిల్మాలయా సమర్పించు: ఎస్. ముఖర్జీస్:

ఏక్ ముసాఫిర్ ఏక్ హసీన

నౌరంగ్- హైద్రాబాద్

ప్రతిరోజు 3 ఆటలు: 3-15, 6-30, 9-30.

3 వ వారం: రాజరాజేశ్వరి- వరంగల్.

4 వ వారం: హమీద్- నాందేడ్

—ప్రసాద్ పిక్చర్స్ విడుదల.

18 వ సంయుక్త వారం!

ప్రసాద్ ఆర్ట్ పిక్చర్స్: కులగోత్రాలు

నిర్మాత: ఎ. వి. సుబ్బారావు

దర్శకత్వం: కె. ప్రత్యగాత్మ.

దీపక్ మహల్ హైద్రాబాద్

నేడు మాత్రమే

రాజేశ్వర్ నిజాంబాద్

ఆటలు: 6-00, 9-30

నవయుగ

6 వ సంయుక్త వారం

శ్రీ కృష్ణసాయి ఫిలిమ్స్ వారి:

మాయా మోహిని (తెలుగు)

తా: రాజశ్రీ, హరిణి, లీలావతి, జయశ్రీ, ఉదయకుమార్.

సెలెక్టు- లోలారం

ఆటలు: 3-00, 6-15, 9-30,

జగత్- హైదరాబాద్

ఆటలు: 6-15, 9-30.

—పూర్ణ పిక్చర్స్ విడుదల.

17 వ సంయుక్త వారం

అంజలి పిక్చర్స్

స్వర్ణమంజరి

తా: ఎన్. టి. రామారావు, అంజలీదేవి.

రీగల్- హైద్రాబాద్

ఆటలు: 6-30, 9-30.

—ఛమ్రియా విడుదల.

ఉత్సవాలకు, వినోదాలకు తరుణం కాదు

మహారాష్ట్ర ముఖ్యమంత్రి విజ్ఞప్తి

బొంబాయి, అక్టో 24

మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వై. బి. చ్యవన్ నిన్న వివిధ రాజకీయ పక్షాలు, ట్రేడ్ యూనియన్లనున్నగు వాటి నాయకులతో చర్చలు జరుపుతూ చైనా దురాక్రమణ పరిస్థితి దృష్ట్యా యీహేడాది ఉత్సవాలు వినోదాలు తగ్గించి తమ సమస్త శక్తి యుక్తులను జాతీయ రంగంలో పని యోగించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.

సమావేశానికి హాజరైన వారంతా యీ విజ్ఞప్తిని పాటింప నిశ్చయించినట్లాయన తెలిపారు.

ప్రస్తుత పరిస్థితుల్లో ఉత్సవాలకు వినోదాలకు తావులేదని శ్రీ చ్యవన్ అన్నారు.

వరంగల్‌లో ఒక గుండా అరెస్టు

(మా విలేఖరి)

వరంగల్, అక్టో 24

నగరంలో విచ్చలవిడిగా విహరిస్తూ, ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తూ హోటళ్లు, పాన్, కల్లు దుకాణాల వారిని, సినిమా పోలీసు వారిని భయపెడుతూ, డబ్బు లాగుతూ "గుండాగా" కాలంగడుపుతున్న నళ్వం పాపయ్య అనే అతన్ని పదవసారి స్థానిక లక్ష్మీటాకీస్ మేనేజర్‌పై దౌర్జన్యం చేయటానికి పూనుకోగా పోలీస్ అధికారి శ్రీ రాజమల్లా రెడ్డి యీ నెల 20వ తేదీ సాయంత్రం అరెస్టు చేశారు.

గత నెల 23వ తేదీన మొఖరం జాహి రోడ్డులో ఆర్. టి. సి. బస్సును అపి కండక్టర్లు బస్సు నుండి లాగి కొట్టిన ఫలితముగా ఇతన్ని మొట్ట మొదటి సారిగా పోలీసులు అరెస్టు చేయటం జరిగినది. వాటి మంది నేటి వరకు ఇతన్ని ఎప్పటి కప్పుడు అరెస్టు చేయటం, జామీనుపై విడుదల చేస్తుండటం పోలీసులకు పరిపాటి అయింది.

సమితిలోని ఇండోనీషియా శాశ్వత ప్రతినిధి మృతి

న్యూయార్క్, అక్టోబర్ 24

ఐక్యరాజ్య సమితిలోని శాశ్వత ఇండోనీషియా ప్రతినిధి సుకర్దయో వీర్యా ప్రాణంతో ఆకస్మాత్తుగా మరణించినట్లు నిన్న ఐక్యరాజ్య సమితి అధ్యక్షుడు అథుల్లాఖాన్ తెలియజేశాడు. ఆ సెంట్రి పక్షుంలాంతానిలిచి ఒకనిమిషం మౌనం పాటించాడు.

నెదర్లాండ్స్ రాయబారి తన సంతాపాన్ని ప్రకటించాడు.

యుగోస్లేవియా రాయబారి

న్యూఢిల్లీ, అక్టో 24

భారతదేశంలో యుగోస్లేవియా రాయబారిగా నియమితులైన డాక్టర్ రడివోజ్ యువాలిక్ తమ అధికార పత్రాలను మొన్న ఉదయం రాష్ట్రపతి భవనంలో రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్‌కు సమర్పించారు.

వరణ సూచన, బుర్రి లక్ష్మీనాయుడు 2-30 ప్రసారసమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా: 6-00 హైద్రాబాదు ఎ వలె, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థులకార్యక్రమము, 7-30 హైద్రాబాద్ ఎ వలె, 9-15 మేటి గాయకుడు (అబ్దుల్ కరీంఖాన్ రికార్డులతోకూర్చిన సంగీత రూపకము), 9-30 రేడియో సంగీత సమ్మేళన్ (తెలుగూర్ నుండి రిలే) 11-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

267.1 మీ (840 కిలోసై)

ఉ: 6-30 సుప్రభాతం, 6-35 భక్తి రంజని (హైదరాబాద్ నుండి రిలే), 6-55 ప్రసారతరంగిణి, 7-00 తె-వా, 7-15 గాంధీ మార్గము, 7-30 వీణ, 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30 హైదరాబాదు వలె, 9-00 వర్తమాన సమాప్తి.

మ: 11-30 రాష్ట్రగానము, 11-40 మాధ్యమిక పాఠశాలలకు, 12-10 గానసుధ, 12-30 కార్మికుల కార్యక్రమము. 1-00 వీణ, 1-30 అబ్దుల్ కరీమ్‌ఖాన్, 1-50 తె-వా, 2-00 వాతావరణసూచన, ప్రసార సమాప్తి.

సా: 6-00 స్థానిక ప్రసారములు. 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమం, 7-30 సంగీత సమ్మేళన్ (మద్రాస్ నుండి రిలే), 9-00 ఆం-వా, 9-15 మేటి గాయకుడు సంగీత రూపకము (హైద్రాబాద్ నుండి రిలే), 9-30 సంగీత సమ్మేళన్ (తెంగుళూర్ నుండి రిలే), 11.00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

దేశరక్షణలో రవాణాకుగల ప్రాముఖ్యం

చైనా దురాక్రమణ దృష్ట్యా పెరిగిందని శ్రీ రాజీజహాదూర్ ప్రసంగం

న్యూఢిల్లీ, అక్టో 24

దేశ రక్షణలో రవాణాకు ప్రముఖమైన పాత్ర వుందని భారతదేశ భూభాగం నుండి చైనా దురాక్రమణదారులను సాంతంవెళ్లగొట్టేవరకు రవాణా పరిశ్రమలో పనిచేస్తున్న వారంతా దీక్షతో కృషిచేయాలని నౌకా రవాణా మంత్రి శ్రీ రాజబహద్దుర్ రోడ్లు అంతర్ దేశీయజల రవాణా సహకార సంఘ సమావేశంలో విజ్ఞప్తిచేశారు. సలహాసంఘం నిన్నముగిసింది.

ఈ సలహాసంఘం దేశంలోని రోడ్డు అంతర్ దేశీయ జలరవాణా పరిశ్రమకు ప్రాతినిధ్యము వహిస్తున్నదని పవిత్రమైన మన నేల నుంచి దురాక్రమణదారులను సాంతం బహిష్కరించేదాకా, లేదానిర్మూలించేదాకా మనం అవిశ్రాంతముగా పర్యత్నకర్తలా కృషి చేయడానికి తీర్మానించుకోవాలని మంత్రి ఉద్బోధించారు.

ఆయన ఇంకా ఇలా అన్నారు:- రోడ్లు, రోడ్డురవాణా అంతర్ దేశీయ జల రవాణా ఉమ్మడి విషయాలనే సంగతి మీకు తెలుసుండే. రవాణా విషయంలో అన్ని రాష్ట్రాలూ అన్యోన్యాశ్రితాలు కనుక దేశీయ ఆర్థికవ్యవస్థ పటిష్టమూ, సమన్వితమూ, అయిన రవాణావ్యవస్థపై ఆధారపడివున్నది కనుకనూ కేంద్ర ప్రభుత్వం దేశమంతటా సమానమైన రవాణా విధానానికి రూపొందించడానికి నియమనిబంధనలలో సమైక్యతను సాధించడానికి నిరంతరముగా కృషిచేస్తోంది. ఇట్టిసమాన విధానాన్ని రూపొందించడంలో తోడ్పడటం ఈ సంఘం కర్తవ్యం.

మోటారువాహనాల పన్ను విధానము, రవాణాపరిశ్రమకు ప్రతిబంధకముగా వుందని చాలమంది అభిప్రాయము. ప్రజాకాంక్షమైన ఆర్థిక వ్యవస్థలో పన్నుల స్థాయిని సరిగా నిర్ణయించడమన్నది చాలా కష్టమైన విషయం. పెరుగుతున్న మన ఆర్థిక వ్యవస్థ అవసరాలను తీర్చడానికి, సమర్థంగా పనిచేసే తక్కువ ఛార్జీలు వసూలుచేసే విస్తృతమయిన రోడ్డు రవాణా వ్యవస్థను సమకూర్చాలంటే మోటారు రవాణా పరిశ్రమలు వంటి కైశవదశలోవున్న పరిశ్రమలవిషయములో పన్నుల విధానాన్ని నిర్ణయించడం మరి కష్టతరమవుతుంది.

లొంగుబాటు ప్రాతిపదికపై సంప్రదింపులు కల్ల

రక్షణమంత్రి మీనన్ స్పష్టీకరణ

బొంబాయి, అక్టో 24

భారతదేశం లొంగుబాటు ప్రాతిపదికపై పెకింగ్ ప్రభుత్వంతో సంప్రదింపులు జరుపబోదని రక్షణ మంత్రి కృష్ణమీనన్ స్పష్టంచేశారు.

నన్ను ఇక్కడ బహిరంగ సభలో ప్రసంగిస్తూ శ్రీ మీనన్ సంప్రదింపుల ద్వారా సరిహద్దు వివాద పరిష్కారానికి చైనా ఆయత్తతను చూపుతున్న దన్నవార్తపై పై విధంగా అన్నారు. గౌరవప్రదమయిన ప్రాతిపదికపై సంప్రదింపులకు భారతదేశం సర్వదా సిద్ధమేనని మన భూభాగంపై దాడి చేస్తున్నవారిని పూర్తిగా తోలగించి వేయడమే మన లక్ష్యమని తెలిపారు దీరు. మన సైన్యం మన ప్రభుత్వం ఎప్పుడూ లొంగిపోదు అని ప్రకటించారు.

సైన్యంలో అధిక సంఖ్యలో చేరండి

శ్రీ పి. ఎన్. రాజభోజ్ విజ్ఞప్తి

పాంతం, అక్టో 24

చైనా దురాక్రమణ దారుల్ని తరిమివేయడానికై ఎక్కువ సంఖ్యలో సైన్యంలో చేరాల్సిందిగా హరిజనులకు, ఇతర వెనుకబడిన వర్గాలకు హరిజన నాయకుడు శ్రీ పి. ఎన్. రాజభోజ్ నిన్న విజ్ఞప్తి చేశారు.

గోవాలో వారం దిగాలాయన పర్యటిస్తున్నారు.

దేశంలో అనేక సమస్యలున్నాయి. అయితే ఇవన్నీ పరిహార్దు వివాదం తీరేవరకూ ఆపండ వద్దు అని కూడా శ్రీ రాజభోజ్ పేర్కొన్నారు.

అస్పృశ్యత తీరి దేశమంతా ఒకే జాతిగా రూపొందిన వాడు మరింత బలవంతంగా నిలువ గలము అయన పేర్కొన్నారు.

గురజాడ శతతమ జయంత్యుత్సవం

నిజాంబాద్, అక్టో 24

స్థానికపౌరుల ఆధ్వర్యాన యీ నెల 21న శ్రీకడబూర్గుమహదేవ్ హాలులో మహాకవి గురజాడ అప్పారావు శతతమ జయంత్యుత్సవాలు జరిగాయి. ఉదయం జరిగిన సభకు శ్రీ దేవులపల్లి కృష్ణశాస్త్రి అధ్యక్షత వహించి మహాకవి శతజయంత్యుత్సవ సందేశము అని వక్కాణించారు.

శ్రీ భోయిరీసున్న ఉత్సవ కార్యక్రమాలను ప్రారంభిస్తూ శ్రీ గురజాడ సాహితీరంగంలో చేసిన సేవను ప్రస్తుతించి ఆయనకు నివాళులు అర్పించారు. సభాప్రారంభములో "ఆంధ్రజనత" సంపాదకులు శ్రీ కె. ఎస్. సుబ్రహ్మణ్యం సభికులకు స్వాగతము చెప్పారు. శ్రీ ఎం. మహబూబ్ ప్రార్థనా గీతాన్ని పాడారు. ఉపన్యాసాల అనంతరము కవి సమ్మేళనము జరిగింది శ్రీ వి. వి. శాస్త్రి వందన సమర్పణ చేశారు.

శ్రీ చుండిగణ్ణాథం అధ్యక్షతన సాయంత్రం జరిగిన సభలో శ్రీ తాపీ ధర్మారావు గురజాడను గురించి మాట్లాడుతూ ఆయనను ఒక యుగపురుషుడుగా అభివర్ణించారు. శ్రీ యుతులు పోతుకూచి సాంబశివరావు, ఉప శ్రీ. వర్మగారు సభలో ఉపన్యసించారు. ఉత్సవసందర్భంలో విద్యార్థుల కొరకు నిర్వహించబడ్డ వ్యాసరచనపోటీలలో గెలుపొందినవారికి కళ్యాణలక్ష్మి పాటకంలో గిరీశం పాత్రము యొక్క పాత్రాభినయముకు సంబంధించిన పోటీలో నెగ్గినవారికి బహుమతులివ్వబడినవి. శ్రీ ఎం.వి.ఎస్. చలపతిరావు కృతజ్ఞతలు తెలిపారు.

మహబూబ్ నగర్ ఆర్.టి.సి. డిపో

రాష్ట్ర కార్మిక మంత్రి దేవసహాయం

హైదరాబాదు, అక్టో 24

రాష్ట్ర కార్మిక రవాణా శాఖ మంత్రి శ్రీ వి. వి. గురుమూర్తి గత శనివారమువాడు మహబూబ్‌నగర్‌లోని స్థానిక ఆర్. టి. సి. డిపోను తనిఖీచేశారు. ఆర్. టి. సి. డిపోపై రాష్ట్ర మంత్రి శ్రీ వి.వి. గురుమూర్తికి స్వాగతమిచ్చిన అధికారులలో తెలంగాణ ప్రాంతానికి చెందిన డివిజనల్ కంట్రోలర్ శ్రీ క్రాడ్ బరి ఇన్స్పెక్టర్ యిన్‌చార్జి శ్రీ పాపారావు, శ్రీ గోపాలస్వామి, శ్రీ వి. సూర్యనారాయణ ప్రభృతులు కలరు. డిపో నిర్వహించి రాష్ట్ర రవాణాశాఖ మంత్రి శ్రీ వి. వి. గురుమూర్తికి అందచేసిన మెమొరాండంలో వారు తమ ఇబ్బందులను సమస్యలను వివరించారు మెమొరాండంలో తెలుపబడ్డ అంశాలు పరిశీలించబడతాయని రాష్ట్ర మంత్రి శ్రీ వి.వి. గురుమూర్తి ఆర్. టి. సి. డిపో నిర్వాహకులకి చెప్పినట్లుతెలుస్తున్నది. మహబూబ్‌నగర్ - గార్లపాడు మధ్య ప్రతిరోజు షటిల్ బస్ సర్వీసు నిర్వహించవలసిందని మహబూబ్‌నగర్ పౌరుల తరపున రాష్ట్ర రవాణాశాఖ మంత్రికి విజ్ఞప్తిచేయబడినది ఈవిజ్ఞప్తిని విని దానిని ఆలోచించగలమని ఆయన చెప్పారు. జిల్లాకలెక్టరు, తదితర అధికారులు, ప్రముఖ కాంగ్రెసు వారులు రాష్ట్ర మంత్రి శ్రీ వి.వి. గురుమూర్తిని కలుసుకొన్నారు. తర్వాత రవాణా మంత్రి శ్రీ వి. వి. గురుమూర్తి చింతగుంటగ్రామంలో విడివర్కర్సుయూనియన్ ఆధ్వర్యాన జరిగిన కార్మికుల సభకు అధ్యక్షతవహించారు. రాష్ట్రేవారాయ ధర్మాదాయశాఖల మంత్రిణి శ్రీమతి టి.ఎన్. సదాలక్ష్మి సభలో ప్రసంగించారు. విడి వర్కర్సు యూనియిన్ అధ్యక్షులు ప్రొ: సి. ఎ. ఆదాం మంత్రులకు స్వాగతంచెప్పారు.

శ్రీ మాలవీయ ఐరోపా పర్యటన

న్యూఢిల్లీ, అక్టో 24

కేంద్ర ప్రభుత్వ గనులు ఇంధనాల శాఖ మంత్రి శ్రీ కె. డి. మాలవీయ పశ్చిమజర్మనీపాటు ఐరోపా పర్యటనకు నిన్న ఉదయం బయలుదేరి వెళ్ళారు. ఈ పర్యటనలో శ్రీ మాలవీయ రష్యా, పోలెండు, రుమేనియా, ఇటలీలకు వెళ్తారు.

పోలెండులో ఆయన భారత బొగ్గు పరిశ్రమకు ఇతోధిక సహాయాన్ని గురించి సంప్రదిస్తారు. మిగిలిన దేశాలలో మూడు పరిశ్రమ వ్యవహారాలు మాట్లాడుతారు.

యూనివర్సిటీ టీచర్ల వయఃపరిమితి-కొత్త జీతాల స్కేళ్ళు

ఉస్మానియా సెనెటు సభ్యుల అనధికార చర్చ

హైదరాబాదు, అక్టో 24

శ్రీయుతులు కె. వి. నారాయణ రెడ్డి, యం. యూనస్ పటేల్, వాసుదేవనాయక్, కోదాటి నారాయణరావు, ఇబ్రహీంఖాన్ అన్సారీ ప్రభృతులు యూనివర్సిటీ గ్రాంట్సు కమిషన్ సూచించిన కొత్తజీతాల స్కేళ్ళు వర్తింపు సమస్యను, యూనివర్సిటీ టీచర్ల వయఃపరిమితిని 60 నుండి 62 కు పొడిగించాలన్న అంశాన్ని పరిశీలించుటకు వీలుగా సెనెట్ సమావేశంలో తీర్మానాలు ప్రవేశపెడుతూ పంకల్పించినట్లు నోటీసులు యిచ్చారు. నిన్న జరిగిన యూనివర్సిటీ సెనెట్ సమావేశంలో ఉస్మానియా యూనివర్సిటీ ఉపాధ్యాయులు డా: డి. ఎస్. రెడ్డి ఈ తీర్మానాలను ప్రోత్సహించుటకు మొగ్గు యిచ్చారు. యూనివర్సిటీ చట్టములో పేర్కొన్న నిబంధనలదృష్ట్యా ఈ తీర్మానాలు ఎజండాలోచేర్చి వాటిని చర్చించే అవకాశం సెనెట్‌కు లేదన్న అభిప్రాయాన్ని ఆయన వెల్లడిస్తూ ముఖ్యమైన ఈ అంశాలు సంస్థ ఆర్థికపరిస్థితులతో మిళితమై వున్నాయన్నారు. డా: డి. ఎస్. రెడ్డి ఈ సందర్భంలో చేసిన ప్రకటనలో యూనివర్సిటీ గ్రాంట్సు కమిషన్ యూనివర్సిటీ అధ్యాపకులకు వయఃపరిమితి పెంచేటి విషయంలోను, జీతాల కొత్త స్కేళ్లను గురించి చేసిన సూచనలు దూరదృష్టితో ఆలోచించవలసి వున్నదన్నారు.

తర్వాత సెండు అంశాలపై సెనెట్ సభ్యులు అనధికార చర్చ జరిపారు. (ఎ. ఎన్. ఎస్.)

ఉక్కు అధికోత్పత్తికి ఇది తరుణం

కేంద్రమంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం ఉద్బోధ

న్యూఢిల్లీ, అక్టో 24

ఉక్కు భారీపరిశ్రమల మంత్రాలయము ఇక ఇప్పటిమంది యుద్ధకాలములో వలె పని ప్రారంభిస్తుందని కేంద్రమంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం నిన్న ప్రకటించారు. జాతీయావసరాన్ని అదుకోడానికి పిలవాలనీ, కాలమోతమాత్రం వెనుకటివే వీలులేదనీ ప్రభుత్వరంగంలో నిర్వహించబడుతున్న మూడు ఉక్కు కర్మాగారాల జనరల్ మేనేజర్ల సమావేశంలో శ్రీ సుబ్రహ్మణ్యం నిన్న ప్రకటించారు.

భారతదేశ ఉత్తర పరిహద్దుల్లో చైనా అప్రకటితయుద్ధం ప్రారంభించిన వాతావరణంలో యీ సమావేశం జరుగుతున్నదంటూ శ్రీ సుబ్రహ్మణ్యం రక్షణ వ్యవహారాలకు ఉక్కు చాలా అత్యవసర వస్తువని ఈ పరిశ్రమల్లో ఉక్కు కర్మాగారాలన్నీ మరింత సామర్థ్యంతో పనిచేయాలని ఉద్బోధించారు.

"దీనులపలె యీ క్లిష్టసమయాన్ని ఎదుర్కోవాలి, జాతి పిలుపునకు జవాబు పలకాలి" అని శ్రీ సుబ్రహ్మణ్యం అన్నారు.

సారంగపూర్ పంచదార ఫ్యాక్టరీకి 25 లక్షలు

ఫైనాన్షియల్ కార్పొరేషన్ మంజూరి

(మా. వి.)

నిజామాబాద్, అక్టో 24

నిజామాబాద్ సమీపమున మన్న సారంగపూర్‌లో నిర్మిస్తున్న సహకార చక్కెరఫ్యాక్టరీకి ఫయినాన్షియల్ కార్పొరేషన్ వారు 25 లక్షలు ఇచ్చినట్లు తెలిసినది. ఫ్యాక్టరీ పరికరాలు దాదాపు రు. 60 లక్షలతో కొనబడినవి. ఫ్యాక్టరీనిర్మాణము అతిజోరుగా సాగుచున్నదని లోర్డు ఆఫ్ డైరెక్టర్ శ్రీ రాంచంద్రా రెడ్డి చెప్పారు.

నిజామాబాద్ జిల్లాలో నవంబర్ మొదటివారం రూరల్ రేడియో ఫారం జరుపుటకు భారీఏర్పాటు సన్నాహాలు జరుగుచున్నవి. ఈ ఉత్సవాలు ప్లాన్ పబ్లిసిటీని పురస్కరించుకొని యేర్పాటు చేయనైనది. రూరల్ రేడియో పోస్టింగులు బోధిగూర్, నవీపేట, తిర్మలాపూర్, సంగంలోనేర్పాటు చేయనైనవి. 6 వ తేదీ మంగళవారంరోజు ఈఉత్సవాలలో గ్రామంలో ఎక్కువ పంట పండించిన రైతును సన్మానించుటకుకూడ పథకాలు రూపొందుచున్నవి. ఈ రైతుకు శాలువ కప్పబడును ఈఘోరంనకు నిజామాబాద్ డి.పి.ఆర్. ఓ. 15 రూపాయలు ఇచ్చు నిమిత్తం ఇచ్చుచున్నారు. ఈరోజు బుర్రకథలు సినిమా ప్రదర్శనలు జరుగును.

ప్రొ: నిర్మలచంద్ర భట్టాచార్య

కలకత్తా, అక్టోబర్ 24

ఇండియా, చైనా స్నేహ సంఘ ప్రధానకార్యదర్శి ప్రొ: నిర్మలచంద్ర భట్టాచార్య (ఎం. ఎల్. సి.) నిన్న చైనా దురాక్రమణ చర్యల దృష్ట్యా తన పదవికి రాజీనామా ఇచ్చారు.

దేశంలో 80 వేల మంది ప్రాథమికోపాధ్యాయుల కొరత

అఖిలభారత ప్రాథమిక విద్యాకౌన్సిల్ సమావేశంలో శ్రీ కిర్‌పాల్ వెల్లడి

న్యూఢిల్లీ, అక్టో 24

ప్రణాళికలో ఉద్దేశించిన సంఖ్యకన్నా ఈ సంవత్సరము ప్రాథమిక పాఠశాలల్లో అధిక విద్యార్థులు ప్రవేశించారు తత్ఫలితముగా 80 వేలమంది ఉపాధ్యాయుల కొరత ఏర్పడింది. ఈ కొరత నెదుర్కొనుటకు సహాయ పడాల్సిందిగా ప్రణాళికా సంఘాన్ని విద్యామంత్రిత్వము అభ్యర్థించింది" అని విద్యామంత్రిత్వ కార్యదర్శి శ్రీ పి. యన్. కిర్‌పాల్ తెలిపాడు.

శ్రీ కిర్‌పాల్ నిన్న యిచట అఖిలభారత ప్రాథమిక విద్యాకౌన్సిలు సమావేశములో మాట్లాడుచు మూడవ ప్రణాళికాకాలానికి ముందరు విద్యార్థులు పాఠశాలల్లో చేరగలరని భావించారా మో అంతమంది ప్రణాళిక మూడవ లేక వాణ్ణవ సంవత్సరాంతానికే చేయుకారని కనుక ప్రణాళికేటాయింపులను సవరించాల్సియుందని అన్నారు.

మూడవ ప్రణాళిక మొదటి రెండు సంవత్సరాల్లో అనుకున్న సంఖ్యకన్నా అధిక సంఖ్యలో విద్యార్థులు పాఠశాలందు ప్రవేశించారు గనుక 1963-64 బడ్జెట్‌లో రాష్ట్రప్రభుత్వాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు ప్రాథమిక విద్యకై అధిక మొత్తాలను కేటాయించాలని ఆయన కోరాడు.

ప్రజల్లో నానాటికి పెరుగుచున్న విద్యాదాహాన్ని అధిక మొత్తాలను కెటాయించి తీర్చాల్సివుంది. నిధుల కేటాయింపుకన్నా ప్రాథమిక విద్య పట్ల మిక్కిలి శ్రద్ధ అవసరం దేశం అన్ని విధాలా అభివృద్ధి చెందాలంటే ప్రాథమిక విద్య నొక పాదపుక్కుగా గుర్తించాలి.

భారతదేశంలో ప్రాథమికవిద్యాభివృద్ధికి కేంద్ర మంత్రిత్వం 1961-76 వరకు రూపొందించిన ప్రణాళికను ప్రస్తావించి ఈ ముసాయిదాను అంతిమంగా తయారు చేయుటకు వీలుగా రాష్ట్రాలుగూడా అట్టిదీర్ఘకాల ప్రణాళికను తయారు చేయాలని, ఉపాధ్యాయ శిక్షణ కార్యక్రమాలను రూపొందించుటకు పరిశీలక సంఘాలను ఏర్పాటు చేయాలని, వచ్చే రెండు సంవత్సరాల్లో యీ ప్రణాళికలు అమలు జరగాలంటే వాణ్ణవ ప్రణాళికాంతానికి శిక్షణపొందిన ప్రాథమిక ఉపాధ్యాయుల కొరతలేకుండాచేయాలని శ్రీ కిర్‌పాల్ అభ్యర్థించాడు.

ప్రాథమిక విద్యాభివృద్ధికి థేంర్ కమిటీ చేయగల సిఫార్సులు మిక్కిలి సహాయపడతాయని ఆయన ఆశించాడు. మధ్యాహ్న భోజన కార్యక్రమాలను, పేద విద్యార్థులకు ఉచితముగా పాఠ్య పుస్తకాలు లభ్యంచేయు పథకాన్ని శ్రీ కిర్‌పాల్ వివరించారు.

భారతీయ జనసంఘం

హైదరాబాదు, అక్టో 24

భారతీయ జనసంఘ నగరశాఖ దేశ ఉత్తర పరిహద్దుల్లో పోరాడే సైనికుల కొరకయి నిధిని ప్రోగుచేయ నిర్ణయించింది.

అక్టోబర్ 26వ తేదీన సాయంత్రం ప్రకాశగిర్జి కోఠిలో జాతీయ రక్షణ దిన సందర్భంగా బహిరంగ సభను ఏర్పాటు చేస్తున్నది.

హైదరాబాద్ వస్త్ర వ్యాపారుల నిర్ణయం

హైదరాబాద్, అక్టోబర్ 24

దీపావళివాడు పెద్దపట్టున దీపాలంకరణలను జరుపక ఆ విధంగా పొదుపు చేసిన మొత్తాన్ని భారత రక్షణ దళాలకు ఉపయోగార్థం పంప హైదరాబాద్ వస్త్ర వ్యాపారులు నిశ్చయించారు.

రక్షణఉద్యోగులు ఎట్టిత్యాగాలకైనా సిద్ధమే

ప్రధానికి ఎస్.ఎం. తెనర్జీహామీ

కాన్పూర్, అక్టో 24

రక్షణవ్యవస్థల ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు ఎస్. ఎం. తెనర్జీహామీ భారత భూభాగంనుండి చైనా దురాక్రమణదారుల తరిమివేయడంలో రక్షణ ఉద్యోగుల పూర్తిసహకారం ఉండగలదని ప్రధానికి వెల్లడించాడు. రక్షణ ఉద్యోగులు ఎట్టి త్యాగాలకైనా సంసిద్ధమేనని తెలిపారు.

ఎన్. సి. సి. కేడెట్లు దేశభక్తి

సైన్యంలో చేరి చైనా సైనికుల నెదుర్కోవాలన్న ప్రగాఢ వాంఛ

హైదరాబాదు అక్టో 24

నేషనల్ కేడెట్లుగా శిక్షణపొందుతున్న కళాశాల యువ విద్యార్థులలో దేశభక్తి ద్విగుణీకృత మగుచున్నది. వేలాది ఎన్. సి. సి. కేడెట్లు వారి అధికార్ల వద్దకు వెళ్ళి సైనిక దళాలలో చేరి భారత భూభాగంపై దురాక్రమణ చేయుచున్నదేశంతో దాడి చేస్తున్న చైనా సైనికదళాలను తామెదుర్కొనవలసిన విధ్యుక్తధర్మం తెలియచేస్తున్నారు.

ఎన్. సి. సి. లో శిక్షణ పొందినట్లు సర్టిఫికెట్లు పొందిన యువకులకు విద్యార్థులకు తగినంత సైనిక శిక్షణ యివ్వటం జరిగింది. వీరు సైనిక దళాలలో చేరే అర్హత కలిగి వున్నారు.

గరల్ కేడెట్లు పురుషులు మాదిరిగానే వైర్లెస్ టెలిఫోన్ ఆపరేషన్లు సర్వింగ్ మొదలైనవి నిర్వహించుటలో శిక్షణ పొందారు. సైనిక దళాలలో చేరే అవకాశం కొరకు గరల్ బోయ్ కేడెట్లు యెదురు చూస్తున్నట్లు తెలుస్తున్నది.

ఆంధ్ర విశ్వసాహితి రచయితల సమావేశం

హైదరాబాద్, అక్టో 24

వై. యం. సి. ఎ. వారాయణగూడాలో ఈనెల 21వ తేదీన ఆంధ్ర విశ్వసాహితి ఆధ్వర్యాన ఒకసాహిత్య సమావేశము జరిగినది. ఆంధ్ర విశ్వసాహితి అధ్యక్షులు శ్రీ పోతుకూచి సాంబశివరావు అధ్యక్షత వహించారు.

సమకాలిక భారత దేశాన్ని ఎటువంటిదృక్పథంతో రచయిత పరిశీలిస్తున్నాడు అనేవిషయం పై శ్రీ కుస్. యల్. పతి ప్రసంగించారు. రచయిత సాధారణముగా సర్వజ్ఞుడయిన వంతిడు శాకపోయినా ఉత్తమరచయితగా పెం

6 వ వారము

ఐనంత్ హైదరాబాద్
ఆటలు: 2.30, 6.00, 8.30

ప్యారడైజ్ సికింద్రాబాద్
ఆటలు: 6.30, 9.30.

నిరీక్షణ

—ఈస్టిండియా విడుదల.

భారతదేశానికి సైనిక సహాయం

కెనడా సంసిద్ధంగా నుందని

న్యూఢిల్లీ, అక్టో 24

న్యూఢిల్లీలో పైనా మ కెనడా తరఫున సైనిక సహాయ మందించుటకు భారతదేశం కోరినట్లు అయితే కెనడా సంపూర్ణ పాలనుతో పరిశీలిస్తుందని కెనడా ప్రధాని జాన్ డిఫెన్ బేకర్ నేడు తెలిపారు.

డిఫెన్ బేకర్ కామన్స్ సభలో ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ భారతదేశంనుండి పైనిక సహాయానికై యింతవరకు అధికారరీత్యా అభ్యర్థన రాలేదన్నారు.

ముఖ్య మంత్రి శ్రీ సంజీవ రెడ్డి శ్రీకాకుళం జిల్లాలో పర్యటిస్తూ యీ నెల 21 న శ్రీకాకుళంలోని ప్రభుత్వ బాలికోన్నతపాఠశాలను సందర్శించారు.

సోవియట్
చలనచిత్రోత్సవం
హైదరాబాద్.
ప్రభాత్ టాకీస్ లో
నేడే చూడండి:
అండ్ క్వయిట్ ఫ్లోస్ ది డాన్ పార్ట్ I
(ఎమ్. షోలోఖోవ్ రచించిన ప్రఖ్యాత నవల ఆధారముగా)
అద్భుత ఆకర్షణ
అన్ ఎన్ ఇ ఎన్ వాటర్
(రెండు చిత్రములు కలర్ & ఇంగ్లీషులో)
ఆటలు: 8.30, 6.30, 9.30.
ఉ॥ 10.0 నుండి 12.0 మరియు ఆటల సమయములలో అడ్వాన్సు బుకింగ్.
రేపటి నుండి: అండ్ క్వయిట్ ఫ్లోస్ ది డాన్ పార్ట్ II

రేపు సా॥ 2-30 నుండి విడుదల
శాంతికళా ఫిల్మ్స్ శాంత (తెలుగు)
తా: ఎన్. టి. రామారావు, అంజలి, గుమ్మడి, కృష్ణకుమారి, చలం, రేలంగి, సూర్యకాంతం, శిరిజ.
నిర్మాత: ఎమ్. ఆర్. జయరామ్ దర్శకత్వం: మానాపురం అప్పారావు
కమల్- హైదరాబాద్
నేటిరాత్రి "టాక్సీ రాముడు"
ఆటలు: 6.00, 9.30.

రేపు మ॥ 3-0 గం॥ లకు గొప్ప ప్రారంభం
శ్రీరామా పిక్చర్స్ వారి
భక్త అంబరీష
నిర్మాత: దర్శకుడు, బోళ్లసుబ్బారావు, B.A.
తారాగణం: ఎన్. వి. రంగారావు, శ్రీరంజని, కాంతారావు.
అలంకార్- సికింద్రాబాద్
మహాకవి పిక్చర్స్ విడుదల.

రేపే మ॥ 12-00 నుండి గొప్ప విడుదల
ప్రభురామ్ పిక్చర్స్: రాఖి

తా: అశోక్ కుమార్, మీనాకుమారి, ప్రదీప్ కుమార్, అనుకా, మహమూద్, వెడప్పుడు, కాంతా కపూర్, జగదీశ్ సేఠీ
దర్శకత్వం: వజాహత్ మిర్జా సంగీతం: శంకర్ జయకిషన్
ఎ. భీమసింగ్ రాయల్ మినర్వా కృష్ణా
హైదరాబాద్ సికింద్రాబాద్ గుంటూరు
శుక్ర, శని, ఆది 4 ఆటలు: 12.30, 3.30, 6.30, 9.30.

క్యూబాపై అమెరికా దిగ్బంధన: ప్రపంచ దేశాల ఆందోళన పరిస్థితి

రష్యా క్యూబాను తనకు క్షిపణి స్థావరంగా మార్చుకొంటున్నదని ఆరోపణ

భద్రతా మండలి అత్యవసర సమావేశం కూడా

వాషింగ్టన్, అక్టో 24

క్యూబాలో తనక్షిపణి స్థావరాన్ని యేర్పాటు చేసుకొని అమెరికామీద దాడికి తగు ప్రయత్నాలను రష్యా కావిస్తూ క్యూబాకు భారీఆయుధాల్ని చేరవేస్తున్నదని గతవారంలో స్పష్టపడినందున తాము రక్షణచర్యగా క్యూబాకుచేరే నౌకల్ని, విమానాల్ని, శకటాల్ని తగురీతి సోదా చేయనిదే పోనివ్వవలదని అమెరికా అధ్యక్షుడు కెనెడీ క్యూబాపై దిగ్బంధనాన్ని నిన్న ప్రకటించాడు. ఈ దిగ్బంధన భారత కాలమానం ప్రకారం నేటి సాయింత్రం 7-30 నుండి అమలులోకి తేబడింది.

ఈ దిగ్బంధన ప్రకటన తర్వాత నిన్నటినుండే అమెరికా నౌకలు క్యూబాతీరంలో కేంద్రీకరించడం ప్రారంభమయింది.

క్యూబా దిగ్బంధనకు చెందిన అమెరికా నోట్సు నేడు రష్యా ద్రోహపూర్వకమైనట్లు మాస్కోలో ప్రకటించబడింది.

కెనెడీ నిన్న ఒక రేడియో టెలివిజన్ బ్రాడ్‌కాస్టు ద్వారా ఈ దిగ్బంధనాన్ని ప్రకటిస్తూ "తనసాహసాన్ని నిలుపరించుకోవలసిందిగా రష్యాను హెచ్చరించాడు. అమెరికాకు కూడా ఆయుధాలు ప్రయోగించడం చేతకాకపోలేదు. ఈ విషయంలో ఏరైనా అవసరముంటే తొలగించుకోవలసిందిగా కూడా కెనెడీ కృశ్చేవ్‌ను కోరాడు.

క్యూబాకుచేరే నౌకల్ని ఆపి అందులోని సరుకుల్ని గురించి తగిన సోదా జరపాల్సిందనీ, అందుకు విరాకరించే నౌకలపై బలప్రయోగం చేయాల్సిందనీ కూడా కెనెడీ తన దిగ్బంధనఉత్తరువులో అమెరికా సేనలను కోరాడు.

ఈ పరిస్థితులలో గట్టిగా పాశ్చాత్య రాజ్యాలు నిలువకపోతే ప్రపంచఅణుయుద్ధం తారస్థాయికి చేరుకోగలదని కూడా కెనెడీ హెచ్చరించాడు. అమెరికా దేశాలు మాత్రం క్యూబా వెలుపలనే ఉండాల్సిందిగా ఆదేశించబడ్డాయి.

రష్యా తనకు స్థావరంగా క్యూబాను వినియోగించుకోడాన్ని నిరోధించేందుకు సాయుధ బలాన్ని ఉపయోగించడానికి అమెరికాకు అధికారమిస్తూ అమెరికన్ దేశాల సంస్థ కూడా తీర్మానించింది. ఈ తీర్మానానికి అనుకూలముగా 19 ఓట్లు వచ్చాయి. ఒక్కదేశం ఓటుచేయలేదు. ఈ దేశం ఉరుగ్వే.

క్యూబాకు 26 రష్యా నౌకలు

రష్యానుండి 26 నౌకలు ఇప్పుడు క్యూబావైపు ప్రయాణం చేస్తున్నట్లు అమెరికా రక్షణశాఖ మంత్రి రాబర్టు మక్‌నామరా ప్రకటిస్తూ వాటిని క్యూబా తీరప్రదేశానికి సోదాచేయడు రెండు మండ రోజులకాలం పట్టవచ్చని అన్నాడు.

అమెరికా నౌకలు ఆగమని కోరినా ఆగకుండా పోయే నౌకల్ని ముంచివేస్తారా అన్న ప్రశ్నకాతడు సాధ్యమయినంత తక్కువ బలప్రయోగం కావించాల్సిందిగా ఆదేశాలు యిచ్చామన్నాడు.

క్యూబాపై అమెరికా దిగ్బంధనకు వ్యతిరేకంగా అమెరికా రాయబారి కార్యాలయముండు గత రాత్రి మాస్కోలోను, లండన్‌లోను వేలాది స్త్రీలు ప్రదర్శనలు జరిపారు.

ఇటలీ, ఫ్రాన్స్, కెనడాలనమర్థన

అమెరికా చర్యకు ఇటలీ సమర్థిస్తూ క్యూబాకు సరిహద్దున్న సంస్థాన్యం ప్రకటనను బోటన్ పేర్కొని ఇదిదురాక్రమణ తత్వమని వివరించాడు.

క్యూబాలో రష్యా ఏర్పాటుచేసిన స్థావరాలలోని అన్ని ఆయుధాలనూ ఐక్యరాజ్య సమితి ఆధ్వర్యాన తొలగించవలయాలని అమెరికా భద్రతా మండలిని కోరింది.

దీనిపై రష్యా వీటో చేయడం ఖాయమేనని అంటున్నారు. ఏమ్మట సమస్య ఐక్యరాజ్య సమితి సర్వసభ నిధి సభకు నివేదించబడుతుంది. అక్కడ యే రాజ్యానికీ వీటోహక్కు లేదు.

జోర్డన్ ఒక చిన్న రాజ్యపు సార్వభౌమాధికారాన్ని పెద్ద రాజ్యం కబళించ ప్రయత్నిస్తున్నదంటూ రష్యా క్యూబాలోకి యుద్ధాయుధాలనేమీ చేర్చలేదనీ, చేర్చడం లేదని తెలిపాడు.

తటస్థరాజ్యాల విజ్ఞప్తి

క్యూబా సమస్యపై పరిస్థితుల్ని విమర్శించేయవద్దని రష్యా, అమెరికాలకు ఐక్యరాజ్యసమితి ఉన్నత కార్యదర్శి ఉథాంటు విజ్ఞప్తిచేస్తూ తటస్థరాజ్యాల ఆందోళనను తెలుపవలసిందిగా కోరారు. గత రాత్రి 45 తటస్థ దేశాలు మరికొన్ని రాజ్యాలు సమావేశమయి నిర్ణయించాయి. ఈ సమావేశంలో పాల్గొన్న రాజ్యాలలో రెండు అమెరికన్ దేశాలుకూడా ఉన్నాయి. ఈ వెలకు యీ తటస్థ దేశాలవర్గం అధ్యక్షుడు అగు సైప్రస్ ప్రతినిధి సమావేశానికి అధ్యక్షత వహించారు. సమావేశ నిర్ణయాన్ని ఉథాంట్‌కు తెలిపేందుకు సైప్రస్, ఘానా, ఐక్యఅరబ్ రిపబ్లిక్‌లతో ఒక ఉపసంఘం వేయబడింది.

టిటో ప్రకటన

బెల్‌గ్రేడ్, అక్టో 24: క్యూబా వ్యవహారంలో యేర్పడిన తీవ్రపరిస్థితి వలన అత్యంత ప్రమాదకరమైన ఫలితాలకు దారితీసే ధోరణి కనిపిస్తున్నందున ఆందోళనకరంగా ఉన్నట్లుయుగోస్లావియా అధ్యక్షుడు టిటో ఒక ప్రకటన చేశాడు.

పరస్పర నిర్ణయముతో తీసుకున్న చర్యలూ ఇతర చర్యలూ యిప్పటికే ప్రపంచ శాంతికి ప్రమాదకరంగా తయారయ్యేట్లు ఉన్నాయని టిటో అన్నాడు.

ఈ తీవ్రపరిస్థితి శాంతియుతంగా పరిష్కరించు కోవాలని టిటో నిన్న ఐక్యరాజ్య సమితి దినోత్సవ సందర్భముగా సందేశమిస్తూ పేర్కొన్నాడు.

తక్షణమే ఐక్యరాజ్య సమితి సర్వప్రతినిధి సభ ప్రత్యేక సమావేశం జరిగి యీ సమస్య చర్చించాలని నేడు టిటో సూచించాడు కూడా.

భద్రతా మండలి సమావేశం

న్యూయార్క్, అక్టో 24: అమెరికా, క్యూబా, రష్యాలు మూడూ వేర్వేరుగా కోరికలు వెల్లడించినందున భద్రతామండలి ప్రత్యేక సమావేశం గత రాత్రి జరిగింది. ఈ నెల భద్రతా మండలి అధ్యక్షుడు అగు రష్యా ప్రతినిధి వెలెరిన్ కోపిన్ అధ్యక్షత వహించాడు. నేడుకూడా యీ సమావేశం కొనసాగింది.

క్యూబాపై అమెరికా దిగ్బంధన

దేశరక్షణ ఒక్కటే నేటి ఆలోచన

(మొదటిపేజీ తరువాయి)

దనివలనేగాని యితర సిబ్బంది కూడా యిలా యివ్వాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.

శ్రీ సీతయ్యగుప్త విజ్ఞప్తి

ఆంధ్రప్రదేశ్ వాడిన్ పరిశ్రమల ఎడిటర్స్, రాష్ట్ర రిగేన్-సిడ్స్ వర్తకుల సంఘాల అధ్యక్షుడు శ్రీకొత్తూరి సీతయ్యగుప్త (ఎం. ఎల్. ఏ.) ప్రజలు సర్వ విధాలుగా మానివేసి దేశరక్షణకై సమైక్యంగా నిలవాలని విజ్ఞప్తిచేశారు. వాతావరణ పరిస్థితులు అనుకూలముగా ఉన్నందున, శత్రుసేనలు అధిక సంఖ్యలో ఉన్నందున కొన్ని చౌకీలు మన వారు వదులుతో వలసి వస్తున్నప్పటికి తుది విజయం మనదే కాగలదు ఈ క్లిష్టపరిస్థితిలో ప్రధానిని మనం బలపరచాలి. ధరలు సమాత్రం పెరగకుండా జాగ్రత్త పడుతూ మనం దేశానికి సేవచేయాలి అని ఆయన కోరారు. దీనిపై చర్చ జరుగుతూ ఖర్చుల్ని తగ్గించాల్సిందిగా కూడా ఆయన వర్తకులకు సూచించారు.

ఇటువంటి విజ్ఞప్తినే రాష్ట్రమంత్రుల వ్యాపారుల సంఘం గౌరవకార్యదర్శి శ్రీ జి. ఎన్. రేడియుకూడా కావించారు.

దుకాణాల గుమాస్తాల త్యాగం

యుద్ధరంగంలో గాయపడిన సైనికులకై అమరక్కాన్ని దానమివ్వడానికి వెయ్యిమంది దుకాణాల గుమాస్తాలు సిద్ధంగా ఉన్నారని రాష్ట్ర దుకాణ గుమాస్తాల సంఘం ప్రధాన కార్యదర్శి ప్రధాని శ్రీ నెహ్రూకు తంతి ద్వారా తెలియజేశారు ఆంధ్రప్రదేశ్ మాజీ సైనికులు కూడా యుద్ధరంగానికి రాగల రని ప్రధానికి తంతిచేస్తూ ఉపస్థకార్యదర్శి మేజర్ ఫరీదుద్దీన్ సంస్థ అత్యవసర సమావేశాన్ని 28 వ తేదీన ఏర్పాటు చేశారు.

సైనిక సహాయనిధి వసూళ్ళకు నిన్న ఉద్యమించిన జనసంఘ వలంటియర్లకు సుల్తాన్ బజారులో ప్రజలు విరివిగా విరాళాలిచ్చారు.

చైనా దురాక్రమణ పరిస్థితులపట్ల దేశం ఎలా వ్యవహరించాల్సిందీ వివరించి ప్రతిజ్ఞమాన్ని నిర్వహించేందుకు 28వ తేదీన నగరంలో బహిరంగ సభ ఏర్పాటుచేయబడింది. అన్ని పక్షాలవారితో ఒక కమిటీని వేయడానికి నగర కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ వి. రాందేవ్ ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డితో చర్చించారు.

నేటిపరిస్థితిలో దేశరక్షణతప్పమరో ఆలోచనకు తావులేదని ప్రజాపార్టీ కార్యదర్శి శ్రీ ఇ. భవానీప్రసాద్ ప్రకటించారు.

ఉస్మానియా సభలో కావించబడిన తీర్మానాన్ని శ్రీ భవానీ ప్రసాద్ శ్రీ వందేమాతరం రామచంద్రరావు (ఎం.ఎల్.ఏ) బలపరిచారు.

ప్రాగాటూల్సు కార్మికుల నిర్ణయం

దేశ పరిస్థితుల దృష్ట్యా అదివారాల్లోకూడా పనిచేయడానికి, అందువల్ల వచ్చిన అదనపు వేతనాన్ని ప్రధాని సహాయనిధికి లేదా సైనికుల సహాయనిధికి మరే ప్రయోజనకర నిధికిగాని విరాళమివ్వడానికి ప్రాగాటూల్స్ కార్మికులు నిర్ణయించుకొని మేనేజింగ్ డైరెక్టరుకు తెలిపారు.

ప్రదేశ్ కాంగ్రెస్ మహిళావిభాగం వారొక ప్రకటనచేస్తూ, నేషనల్ సేవింగ్ సర్టిఫికెట్లుకొని దేశ స్వాతంత్రతకు సాయపడాల్సిందిగా విజ్ఞప్తిచేశారు. పరిహద్దుల్లో నిలిచిఉన్న మన సైనికులకు స్వెటర్లు, పుల్ ఓవర్లు ఉన్నితో కుట్టి ఇవ్వగల మహిళలు గాంధీభవన్‌లోని మహిళావిభాగానికి అందజేయాల్సిందిగా కూడా విజ్ఞప్తి చేయబడింది.

సరిహద్దు రక్షక సహాయతా నిధికి 40 వేలు విరాళం

రక్షణ మంత్రికి ఢిల్లీ పౌరుల సమర్పణ

న్యూఢిల్లీ, అక్టో 24

సరిహద్దుల రక్షణకై నిలిచిపోరాడుతున్న భారత సేనల సంక్షేమం నిమిత్తము ఢిల్లీ పౌరులు ఈనాడు 40 వేల రూపాయిల చెక్కును రక్షణ మంత్రి శ్రీ కృష్ణమేనన్‌కు అందజేశారు.

ఢిల్లీ కార్పొరేషన్ మేయర్ నూరుద్దీన్ అహ్మద్ యీ చెక్కును రక్షణ మంత్రికి నేడు ఇచ్చారు. రక్షణ మంత్రి అధ్యక్షతన ఏర్పాటు చేయబడిన "సరిహద్దు రక్షక సహాయతా నిధి"కి విరాళాలిచ్చేవారు నిధి కార్యదర్శి సయనామాను (కరాచీ రక్షణ

మొదటిపేజీ తరువాయి

దేశమునుండి వచ్చింపబడ అనుకోవటలేదు. ఈ విషమ పరిస్థితిలో ఆఫ్రికా, ఏషియా దేశాలైనా భారతదేశానికి సత్వర సహాయాలను పంపింపవలసి ప్రకటనలో యుంది.

చైనా-భారతదేశాలు యుద్ధానికి దిగినందున చైనాప్రభుత్వం, ప్రజలు ప్రపంచంలోని అణిచివేతకు గురయిన మిత్రులతో విచారం వెలిబుచ్చారనీ, రెండుదేశాల మధ్య యింతవరకు సరిహద్దు రేఖ యేదీ గుర్తించబడలేదని మాక్ మోహన్ రేఖ బ్రిటిష్ వారు భారత-చైనాదేశాల ప్రజలపై బలవంతంగా దుర్దజాలినదని, 1959 వరకు కొన్ని చోట్లతప్ప వెనుకటినుండి భావిస్తున్న ఒక సరిహద్దురేఖను సహజముగా పాటించుట జరిగిందని ఆ ప్రకటనలో యుంది.

భారతదేశ, చైనాలు అక్టోబరు 18న తుది రేఖ సంభవించినప్పటి నుండి సరిహద్దు తూర్పు, పశ్చిమ విభాగాలపై భారీ యెత్తున దాడుల జరగంభించి చైనీయులు భారత భూభాగంలోకి చొచ్చుకవచ్చారు. ఇంకా వారు పురోగమిస్తూనే యున్నారు. ఈ పరిస్థితిలో నెహ్రూగారు రేడియో సందేశంలో అన్నట్లు చైనీయులు మన భూభాగాన్ని ఆక్రమించి దాని పై దేశాలదుటకు మనమెప్పుడూ అనుమతించము అని విదేశీయాంగ శాఖామంత్రి చెప్పాడు.

గత రాత్రి పెకింగ్‌లోని ఐక్యఅరబ్ రిపబ్లిక్ రాయబారి జరిగాయాన అరబ్ లేఖనం తానుగారోరి చైనా ప్రధాని చౌ-ఎన్-లైని కలిసి వారక్ నుండి ఒక సందేశాన్ని అందజేశారు. ఈ సమావేశం అనంతరమే చైనా ప్రభుత్వం నేటి ఉదయం తన నూతన పరిణామనము నూచిస్తూ ప్రకటన చేసిన. ఈ ప్రకటనను విలేఖరులకు విడుదల చేసిన తర్వాత చౌరావు అనుగంటలకు చైనా విదేశాంగశాఖ ఉప మంత్రి కెంగ్ పియాంగ్ భారత ఛార్జిడఫేర్స్ రాయబారి కె. రెడ్డిని పిలిపించి ఆ ప్రకటన ప్రతిని అందజేశాడు.

ఇండోనేషియా, సూడాన్‌ల ఆందోళన

చైనా-ఇండియాల మధ్య యుద్ధం సాగుతున్నందుకు ఇండోనేషియా ఆందోళన వెలిబుచ్చింది. అధికారయుతమైన వ్యాఖ్యానం జరుగలేదుగాని ప్రాచ్య పాశ్చాత్య దేశాలమధ్య శీతల యుద్ధమే కాక ఆసియా ఆఫ్రికా దేశాలమధ్య వైరుధ్యం కూడా తలెత్తగా ప్రారంభించి యుద్ధానికి దారితీసేట్లున్నదని అభిజ్ఞ వర్గాలు తెలుపుతున్నాయి.

సూడాన్ అధ్యక్షుడు ఇబ్రాహీం అబ్బాద్ ఇండియా-చైనాల మధ్య వివాదం శాంతియుత పరిష్కార ప్రియ జాతీయకయి సమితిలోని ఆఫ్రేషియా రాజ్యాల్ని కలవాల్సిందిగా తమప్రతినిధికి ఆదేశం పంపాడని తెలుపబడింది. అటు చైనా-ఇండి ప్రతినిధులతో కూడా సంప్రదించాడు.

మంత్రిత్వశాఖ, రూం నెం. 184, బ్లాక్ బ్లాక్, కేంద్ర సెక్రటేరియట్, న్యూఢిల్లీ) పంపవచ్చును.

హాఫీజుమహమ్మద్ ఇబ్రహీంచే రు. 500 విరాళం

భారతదేశపు ఉత్తర సరిహద్దులో శత్రు సైన్యాలను వీరోచితంగా ఎదుర్కొంటున్న జవానుల కుటుంబాల సంక్షేమానికి కేంద్ర, నీటి పారుదల విద్యుచ్ఛక్తి మంత్రి హాఫీజ్ మహమ్మద్ ఇబ్రహీం రు. 500లు విరాళం యిచ్చారు.

కేంద్ర నీటిపారుదల, విద్యుచ్ఛక్తి ఆఫీసర్లు సిబ్బంది వసూలు చేస్తున్న నిధికి మంత్రి యీ విరాళంయిచ్చారు.

పోరాటం విరమణతై సింహళ ప్రధాని ప్రయత్నాలు

ఆఫ్రేషియా రాజ్యాల సహాయాన్నికోరుతూ నాసర్ కృషి కూడా

లండన్, అక్టో 24

చైనా-ఇండియా సరిహద్దుల్లో పోరాటాన్ని విరమించేయడానికి సింహళ ప్రధానమంత్రి శ్రీమతి సిరిమావో బండారునాయకే భారతప్రధానితోను, చైనా ప్రధానితోను కూడా ఉత్తరాలద్వారా ప్రయత్నాలుజరిగిస్తున్నట్లు వేడిక్కడ ప్రకటించబడింది.

నేడుసింహళ మంత్రివర్గసమావేశం జరిగి చైనా-ఇండియా పోరాట పరిస్థితి పరిశీలించబడింది.

ప్రస్తుతంకొలంబోలోఉన్న ఢిల్లీలోని సింహళ హైకమీషనర్, పెకింగ్‌లోని సింహళ రాయబారులతో నేడు శ్రీమతి సిరిమావో చర్చలుజరిపింది కూడా.

కొలంబోనుండి వెలువడిన వార్త ప్రకారం ఐక్యఅరబ్ రిపబ్లిక్ రాయబారి జరిగాయాన అరబ్ లేఖనమాం తానుగారోరి చైనా ప్రధాని చౌ-ఎన్-లైని కలిసి వారక్ నుండి ఒక సందేశాన్ని అందజేశారు. ఈ సమావేశం అనంతరమే చైనా ప్రభుత్వం నేటి ఉదయం తన నూతన పరిణామనము నూచిస్తూ ప్రకటన చేసిన. ఈ ప్రకటనను విలేఖరులకు విడుదల చేసిన తర్వాత చౌరావు అనుగంటలకు చైనా విదేశాంగశాఖ ఉప మంత్రి కెంగ్ పియాంగ్ భారత ఛార్జిడఫేర్స్ రాయబారి కె. రెడ్డిని పిలిపించి ఆ ప్రకటన ప్రతిని అందజేశాడు.

ఇండోనేషియా, సూడాన్‌ల ఆందోళన

చైనా-ఇండియాల మధ్య యుద్ధం సాగుతున్నందుకు ఇండోనేషియా ఆందోళన వెలిబుచ్చింది. అధికారయుతమైన వ్యాఖ్యానం జరుగలేదుగాని ప్రాచ్య పాశ్చాత్య దేశాలమధ్య శీతల వలెనే ఆసియా ఆఫ్రికా దేశాలమధ్య వైరుధ్యం కూడా తలెత్తగా ప్రారంభించి యుద్ధానికి దారితీసేట్లున్నదని అభిజ్ఞ వర్గాలు తెలుపుతున్నాయి.

సూడాన్ అధ్యక్షుడు ఇబ్రాహీం అబ్బాద్ ఇండియా-చైనాల మధ్య వివాదం శాంతియుత పరిష్కార ప్రియ జాతీయకయి సమితిలోని ఆఫ్రేషియా రాజ్యాల్ని కలవాల్సిందిగా తమప్రతినిధికి ఆదేశం పంపాడని తెలుపబడింది. అటు చైనా-ఇండి ప్రతినిధులతో కూడా సంప్రదించాడు.

కోరీచౌరాస్తాలో ట్రాఫిక్‌కు ఆటంకం

పండ్ల అమ్మకం దారిచే మున్సిపలు లారీ అటకాయింపు

హైదరాబాదు, అక్టో 24

యాపిల్స్‌పండ్ల ప్రదర్శనాలనిన్న సాయంత్రం ఇక్కడ సుల్తాన్ బజారు, కోరీచౌరాస్తాలో కొద్దిగంటలపాటు అన్ని రకాల ట్రాఫిక్‌కు నిలువుపుల జేయుటతో జనరద్దీ యేర్పడింది.

కాలిబాటల ప్రక్కలానుండి పండ్లపై వేళ్ళుకొని అమ్మేవారి తడ్డనుంచి యీ యాపిల్స్‌ను మరికొన్ని పండ్లను ముట్టివల్ సిబ్బంది స్వాధీనంచేసుకొనిబాటసారులలో పూచటం జరిగింది. పండ్ల అమ్మేవారు తమబండ్లను అడ్డంగానిలిపి లారీ కదిలిపోవుటకు ఆటంకం కలిగించారు. ఈసమయంలో పోలీసుసిబ్బంది యీ ప్రదేశానికివచ్చి పరిస్థితిని అదుపులోకి తీసుకురావడానికి ప్రయత్నించినా పండ్లువున్న లారీకి అనరోధము తప్పలేదు. చివరకు నగర పోలీసు అసిస్టెంట్ కమిషనర్లుతక్కడికివచ్చిముట్టివల్ లారీకి యేర్పడ్డ ఆటంకాన్ని తొలగించారు.

శ్రీ సి. అన్నాదొరై విడుదల

వెల్లూరు, అక్టో 24

ద్రవిడ మున్నేట్ర కజగం నాయకుడు, రాజ్యసభ సభ్యుడునగు శ్రీ సి. అన్నాదొరై మూడువేల కడిన శిక్ష అనుభవించిన అనంతరం యీఉదయం విడుదలయ్యారు. మరో పది మంది డి. ఎమ్. కె. వాలంటీర్లు కూడా విడుదల చేయబడ్డారు.

కావలెను
హైదరాబాద్, సికిందరాబాద్ జంటనగరాలలో మంచి పరుతులపైన మా ప్రఖ్యాత పాన్‌డబ్బాలకు, మంచి అనుభవము, ప్రచారము గల అమ్మకపు ఏజంటు కావలెను.
ఆంధ్రరోలర్ ఫ్లోర్ మిల్స్
మున్సిపల్ బిల్డింగ్, నిజాంపేహిరోడ్, హైదరాబాద్
ఫోన్: 684. (A. A.)

రేపు సా॥ 2.30 గం॥ గొప్ప విడుదల
అన్నపూర్ణా పిక్చర్స్:
రాంగరాముడు
తా: నాగేశ్వరరావు, సావిత్రి, జమున, సూర్యకాంతం, రేలంగి, కె. వి. జగ్, నాగేశ్వరరావు.
దర్శకత్వం: కె. వి. రెడ్డి
రాజేశ్వర్- సికింద్రాబాద్

Edited, printed and Published by N. Narotham Reddy M. A. for the Golconda Publication Ltd. at Golconda Printing Press (A. P.)

శనగపప్పు	46-00	61-00
పసుపుగింజలు	85-00	87-00
కందిపప్పు పెద్దది	78-00	85-00
కందిపప్పు చిన్నది	78-00	80-00
పెసరపప్పు	68-00	83-00
మినుపప్పు	102-00	104-00
పెసరపప్పు	64-00	67-00
నల్లపప్పు	17-75	17-87
కర్పూరము	25-00	25-00